కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 21, జులై 2023 16 పేజీలు


## ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కల్గించాలి



2లో...



# కర్షకుల్లో.. హర్షం

2 లో..

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జూన్ 9న మృగశిర కార్తె ప్రవేశించింది. నాటి నుండి నేటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వానా కాలం వరి పంటల సాగు పరిస్థితి ఏమిటని మదనపడ్డారు. ఈ వానాకాలం పంట సాగు ఆలస్యమవుతుందని ఆవేదనకు గురయ్యారు. వర్షాలు కురుస్తాయా లేదా అనే సందేహం కూడా రైతులను వెంటాడింది. ఏది ఏమైనప్పటికీ వరుణ దేవుడు కరుణించడంతో రెండు రోజు లుగా కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ భూముల్లో తేమ శాతం పెరిగింది.

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** దుక్కులు దున్ని కరిగట్టు చేసి నాట్లు వేసుకునే అవకాశం కలిగింది. నారు మళ్లు 15 రోజుల క్రితమే సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుం డడంతో దుక్కులు దున్ని కరిగట్టు చేసే లోపు నార్లు చేతికొస్తాయి. వెంటనే నాట్లు వేయడానికి రైతులు సమాయాత్తం అవుతున్నారు.

**వర్షాల ప్రభావంతో చల్లబడిన వాతావరణం**

**రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం**

**మెట్టపంటల రైతులకు ఉపశమనం**



### ఈవిఎం, వివి ప్యాట్ వినియోగంపై
# ప్రచారం చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివి ప్యాట్‌ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈవిఎం, వివి ప్యాట్ అవగాహన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

2లో...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఈవిఎం, వివి ప్యాట్లపై అవగాహన కేంద్రం, శిక్షణ అవగాహన రథాలను ప్రారంభించిన కలెక్టర్**

## పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి



16లో...

### ఎల్రక్టానిక్ ఓటు యంత్రాల అవగాహనను
# ప్రారంభించిన జిల్లా కలెక్టర్



2 లో..

### ఓటరు జాబితా తయారులో బూత్ స్థాయి
# అధికారులదే కీలక పాత్ర



**సిరిసిల్ల బ్యూరో, జూలై 20, ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా నవీకరణ, సవరణలో బూత్ స్థాయి అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పంచాయితీ రాజ్ గెస్ట్‌హౌజ్‌లో సిరిసిల్లలోని బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్‌లకు అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్(ఏఎల్ఎంటి) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

2 లో..

**- అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

# ఎల్ట్రకానిక్ ఓటు యంత్రాల అవగాహనను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

మొదటి పేజి తురువాయి..

**- ఈవిఎం డిమోన్ట్రేషన్ కేంద్రాలు, మొబైల్ వాహనాలు ప్రారంభం**

**- ఆగస్టు 21న డ్రాఫ్ట్ రోల్ పబ్లిషింగ్**

**- పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ పరికారల ద్వారా ఓటు వినియోగంపై ఎవరికి ఎటువంటి సందేహాలు లేకుండా స్పష్టతను ఇచ్చేలా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాలు, ప్రత్యేక కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ప్రారంభించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవిఎం అవగాహన కేంద్రాన్ని, మొబైల్ వాహనాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల, నియోజక వర్గాలకు చెందిన తహిసిల్దార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందరింలో వివిధ రాజీకయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఎలక్ట్రానిక్ ఓటు యంత్రాల ద్వారా ఓటు వినియోగం, అనుమానాలు లేకుండా ప్రతి ఒక్కరికి యంత్రాలపై స్పష్టతను, అవగాహనను కల్పించే దిశగా హుజురాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గ కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయాల్లో, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పాటు కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిపాట్‌లతో ఈవిఎం డిమాన్షేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గానికి రెండు వాహనాల ద్వారా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిపాట్‌లను ఏర్పాటు చేసి సిబ్బందిని, పబ్లిక్ అడ్రస్ సిస్టం, టీవీలను ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా అవగాహనను కల్పించనున్నట్లు తెలిపారు.



కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్, ఆర్ఓగా కరీంనగర్ నియోజకవర్గానికి రెవెన్యూ డివిజనల్ అధికారితో పాటు ఈఆర్ఓగా మున్సిపల్ కమీషనర్, కరీంనగర్‌ను అదనంగా భారత ఎన్నికల కమీషన్ నియమించిందని, చోప్పదండి నియోజకవర్గంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, మానకొండూర్ నియోజకవర్గానికి అడిషనల్ కలెక్టర్, హుజురాబాద్ నియోజకవర్గానికి హుజురాబాద్ ఆర్డిఓలను ఈఆర్ఓలుగా, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఎఈఆర్ఓ)లుగా కరీంనగర్ నియోజకవర్గంలో కరీంనగర్, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ తహసిల్దార్లు, డిప్యూటీ మున్సిపలల్ కమీషనర్, చోప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గాలలో మున్సిపల్ కమీషనర్లతో పాటు నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లు, మానకొండూర్ నియోజకవర్గంలో తహసిల్దార్లను భారత ఎన్నికల కమీషన్ నియమించిందని వివరించారు. జూలై 15 వరకు వచ్చిన ఓటరు దరఖాస్తులను జూలై 27న డిస్పోజల్ చేయాలని, ఆగస్టు 4 వరకు పోలింగ్ కేంద్రాల మార్పు, ఇతర చర్యలకై ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని 21 ఆగస్టును డ్రాఫ్ట్ రోల్ పబ్లిషింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జివి శ్యాంప్రసాద్ లాల్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, కలెక్టరేట్ ఏఓ జగత్ సింగ్, నియోజకవర్గాల తహసిల్దార్లు,, బీఎస్పీ పార్టీ ప్రతినిధి గాలి అనీల్‌కుమార్, బీజేపీ పార్టీ ప్రతినిధి రమణరావు, సిపిఐ పార్టీ ప్రతినిధి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహనాచారి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రబెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈవిఎం, వివి ప్యాట్ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలి

మొదటి పేజి తురువాయి..

అనంతరం కలెక్టరేట్ ఆవరణలో అసెంబ్లీ నియోజక వర్గాలలో ఈవిఎం, వివి పాట్ ద్వారా ఓటు వేయడం గురించి ప్రచారం చేసే మూడు శిక్షణ అవగాహన రథాలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎన్నికల కమీషన్ మార్గ దర్శకాల ప్రకారం ఫస్ట్ లెవల్ చెకింగ పూర్తి చేసుకున్న ఈవిఎం యంత్రాల్లో 10శాతం యంత్రాలను, వివి ప్యాట్లను అవగాహన కార్యక్రమాల వినియోగం కోసం జిల్లా ట్రెజరీ కార్యాలయ స్ట్రాంగ్ రూంకు తరలించామని అన్నారు. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం మన జన్మ హక్కు అని, ఈవిఎం యంత్రాలు, వివి ప్యాట్‌ల ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలనే దానిపై ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కోసం అసెంబ్లీ నియోజక వర్గానికి ఒకటి చొప్పున మూడు వాహనాలను సిద్ధ ంచేశామని, ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో ఈ వాహనాలు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎవో శ్రీనివాస్, మంథని డివిజన్ అడ్మినిస్ట్రేటీవ్ అధికారి తూము రవీందర్, ఎన్నికల డిటి ప్రవీణ్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.



# కర్షకుల్లో హర్షం..

(మొదటి పేజీ తరువాయి..)

వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ వానాకాలం వరి పంటపై ఆశలు వదులుకున్న రైతుల్లో తిరిగి ఆశలు చిగురిస్తున్నాయి. వరుణ దేవుడు కరుణించాలని జలాభిషేకాలు కూడా చేశారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. రైతుబంధు పథకం రైతుల ఖాతాల్లో జమ అయింది. విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నారు. వారం రోజుల్లో నాట్లు వేయడం ప్రారంభించి నిర్దేశించిన ఎకరాలు సాగు చేయనున్నారు. వ్యవసాయ బోర్లు, బావుల కింద నాట్లు వేశారు. బోర్లు, బావులు లేని రైతులు వర్షాలకై ఎదురు చూస్తున్నారు. ఎడమ కాలువ నీరు విడుదల చేస్తే పూర్తి స్థాయిలో నాట్లు వేసి వానాకాలం పంట ఆశించిన స్థాయిలో దిగుబడి పొందేలా రైతులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. గత ఏడాది వానాకాలం, యాసంగి సీజన్‌లలో అదునులో వరి నాట్లు వేశారు. అకాల వర్షాలు, ఈదురుగాలులకు వరి పంట దెబ్బతిని రైతులు నష్టపోయారు. మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో వర్షపాతం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా రైతులకు విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రీ ఫేజ్ విద్యుత్ ఇస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పెద్దగా విద్యుత్ సమస్య కూడా లేకుండా పోతుంది. వర్షాలకు రహదారులన్నీ చిత్తడిమయంగా మారాయి. గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదతో నిండిపోయాయి. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉంది. గ్రామపంచాయితీ పారిశుద్య కార్మికులు సమ్మెలో ఉండడంతో నిల్వ ఉన్న నీటిని తొలగించే నాధుడే కరువయ్యారు. మురుగు కాలువల్లో వర్షపు నీరు ప్రవహిస్తుంది. చెత్త చెదారం పేరుకుపోయి వర్షపు నీరు మురుగు కాలువల నుండి రహదారులపై ప్రవహిస్తుంది. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం చల్లబడి జనం ఊపిరి పీల్చుకున్నారు. తీవ్ర ఎండలు, ఉక్కపోతతో అల్లాడిన జనానికి వర్షాలు ఉపశమనం కలిగించాయి.

## స్పష్టమైన ఓటరు జాబితా తయారులో

# బూత్ స్థాయి అధికారులదే కీలక పాత్ర

మొదటి పేజి తురువాయి..





ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించాడానికి తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుకోవడం చాల అవసరమన్నారు. ఇందుకు బూత్ స్థాయిలో బిఎల్‌వోలది కీలకపాత్ర ఉంటుందని, ఇంటింటికి తిరిగి పూర్తి వివరాలు తగిన ఆదారాలతో సేకరించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని ప్రస్తుతం చేపడుతున్న స్పెషల్ సమ్మరి రివిజన్ 2 ప్రకారం నూతనంగా వచ్చిన నిబందనలు, మార్పులు, సడలింపులపై బిఎల్‌వోలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పెర్కొన్నారు. ప్రధానంగా పారం 6,7,8పై పూర్తి అవగాహన పెంచుకోవాలని నియోజకవర్గ ట్రైనర్లకు శజక్షణ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే ట్రైనర్‌లను అడిగి నివృత్తి చేసుకోవలన్నారు. వేములవాడ పరిధిలో వేములవాడ బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్‌లకు చందుర్తి మండల కేంద్రంలో, రుద్రంగి మండలాల బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్‌లకు నిర్వహించి శిక్షణ కార్యక్రమంకు జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ హజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు శ్రీనివాసరావు, పవన్ కుమార్, సంబందిత మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కల్గించాలి

మొదటి పేజి తురువాయి..

**ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**లింగన్నపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎంలతో సమీక్షా సమావేశం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్పత్రులలో సంస్థాగత ప్రసవాలు పెంచే విధంగా ఏఎన్ఎంలు కృషి చేయాలని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న అత్యాధునిక సేవలపై అవగాహన కల్పించి ప్రజలకు నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గురువారం గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 16 మంది ఏఎన్ఎంలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య 71 శాతం ఉందని, మిషన్ 80లో భాగంగా లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. సాధారణ ప్రసవాలతో కలిగే దీర్ఘకాలిక లాభాల పట్ల అవగాహన కల్పిస్తూ సిజరియన్ల కట్టడి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ మంగళవారం, శుక్రవారం డ్రైడేలో కార్యక్రమం క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజాప్రతినిధులను, ప్రజలను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. లింగన్నపేట, ముస్తాఫనగర్ గ్రామాల్లో ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరయ్యాయని, ఒక్కో ఆరోగ్య ఉపకేంద్రం 20 లక్షల రూపాయలతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించడానికి టెండర్లు పిలువాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. సుమన్‌మోహన్‌రావు, ఉప వైద్యాధికారి డా. శ్రీరాములు, మెడికల్ ఆఫిసర్ డా, వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఏఈ సాయికుమార్‌లతో పాటు స్థానిక వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినీలకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త: రెసిడెన్సియల్ పాఠశాలలోని విద్యార్థినీలకు క్రమం తప్పకుండా మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గురువారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థినీల ఎన్‌రోల్‌మెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న వసతుల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో టాయిలెట్లు ఇతర పునరుద్ధరణ పనుల కోసం 9 లక్షల 70 వేలు మంజూరయ్యాయని, అట్టి పనులను ఎందుకు ప్రారంభించలేదని సంబంధిత ప్రిన్సిపాల్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని శుక్రవారం నుండి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాఠశాలలో మొత్తం 590 మంది విద్యార్థినీలు విద్యను అభ్యసిస్తున్నారని ప్రిన్సిపాల్ కలెక్టర్‌కు వివరించారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీలను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా నిరంతరం నీటి సరఫరా జరుగుతుందని, ఎప్పుడైన అంతరాయం ఏర్పడితే నీటి సరఫరా అందించడానికి ప్రత్యామ్నాయంగా బోర్ ఉందని, దానికోసం మోటార్‌ను మంజూరు చేయాలని ప్రిన్సిపాల్ కలెక్టర్‌ను కోరారు.



## సంపద వనంలో పూర్తి స్థాయిలో మొక్కలు నాటాలి

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఏర్పాటు చేసిన సంపద వనంలో పూర్తిస్థాయిలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. 12 ఎకరాల విస్తీర్ణంలో 5 బ్లాకుల్లో 5 వేల మొక్కలు నాటేందుకు ఈ సంపద వనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే గుంతలు తీసిన వాటిలో త్వరగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, అదనపు ఆర్డీవో మధన్‌మోహన్, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ నిర్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి సేవలు మరువలేనివి

మానకొండూర్, ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి సేవలు మరువలేనివని సీనియర్ సిటిజన్ రైతునాయకుడు, ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో దామోదర్‌రెడ్డి 67వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నాయకులతో కలిసి పోలాడి రామారావు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఆనాడు కమలాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారాని విశేష సేవలందించిన గొప్పనాయకులు దామోదర్‌రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలోనే అప్పుడి కమలాపూర్, ఇప్పటి హుజురాబాద్ నియోజకవర్గానికి గుర్తింపు తెచ్చిన



ఘనత దామోదర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 29ఏళ్లకే ఎమ్మెల్యేగా 30ఏళ్లకే మంత్రిగా కరీంనగర్ జిల్లాలో 1985నుండి 2004వరకు వరుసగా 4సార్లు ఎమ్మెల్యేగా, 3సార్లు మంత్రిగా ఎన్నికైన ముద్దసానిని బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా భూస్వాములు, పెత్తందార్ల పాలిట సింహ స్వప్నంగా, కమలాపూర్ కుర్రోడు అని అందరు ముద్దుగా పిలిచే పేద, బడుగు బలహీన వర్గాల నాయకులను తయారుచేసిన నాయకుడు స్వర్గీయ ముద్దసాని దామోదర్‌రెడ్డి అని కొనియాడారు. తన ప్రత్యేక విన్నపం మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని 2000వ సంవత్సరం మే నెల 12వ తేదీన కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని మాస్వగ్రామం వన్నారం గ్రామానికి దామోదర్‌రెడ్డి రప్పించి కరీంనగర్, వరంగల్ ప్రధాన హైవే గట్టుదుద్దెనపల్లి గ్రామం నుండి మా వన్నారం మీదుగా ఏరడపల్లి, అర్కండ్ల, గంగారం, ఎల్బాక, చల్లూర్ గ్రామం వరకు 14కిమి, బీటి రోడ్డు నిర్మాణం పనిని చంద్రబాబుతో మంజూరి చేయించి దామోదర్‌రెడ్డి పూర్తిచేయించారని, మానకొండూర్, శంకరపట్నం, వీణవంక మండలాల రైతులకు ఇట్టి రోడ్డు నిర్మాణంతో ఎంతో మేలు చేకూరుతుందని రామారావు గుర్తుచేశారు. డాషింగ్, డేరింగ్, డైనమిక్, మాస్‌లీడర్‌గా దామోదర్‌రెడ్డి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపో యారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్యాల రాంరెడ్డి, తోట శ్రీనివాస్, గూడూరి స్వామిరెడ్డి, ఏనుగు చొక్కారెడ్డి, గోపు గోపాల్‌రెడ్డి, బండ కిషన్‌రెడ్డి, తాట్టిపల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిని మరిచి ఇతరులకు లొంగవద్దు

**-నియోజకవర్గ అభివృద్ధికి 1600 కోట్లు పెట్టాం**

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

మల్యాల, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచిందని, దేశ వ్యాప్తంగా ప్రకటించిన 18 అవార్డులలో 18 తెలంగాణ రాష్ట్రం సాధించడం ఇందుకు నిదర్శనమని, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాటుపడుతుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. గురువారం మల్యాల మండల కేంద్రంలో 7 కమ్యూనిటి భవన నిర్మాణాలకు 4 లక్షల చొప్పున మంజూరైన 28 లక్షల ప్రొసీడింగ్ ప్రతులను కుల సంఘాల నాయకులకు అందజేశారు. తమది చేతల ప్రభుత్వమని, ఇప్పటి వరకు చొప్పదండి నియోజకవర్గంలో 1600 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. మల్యాల మండలంలో 200 కోట్లతో రైతుబంధు అందిస్తున్నామని, ఒక్క మల్యాల పంచాయితీకి ప్రతినెల 27 లక్షల ఆసరా పెన్షన్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మల్యాలలోని జగ్గని ఒర్రె ప్రక్షాళనకు 4 కోట్లు నిధులు మంజూరైనట్లు, ఓటిల ద్వారా మల్యాలలోని చెరువులను నింపుతామని కూడా ఎమ్మెల్యే తెలిపారు.

**- కాంగ్రెస్ హయంలోనే రైతుల ఆత్మహత్యలు.....**

నిరంతరం అభివృద్ధి ప్రజల కోసం పాటుపడే కేసీఆర్ ఆడపిల్లల పెళ్లికి కళ్యాణ లక్ష్మీ, వరద కాలువ జీవన నదిలా మార్చి ప్రాజెక్టులతో సాగు నీరు అందించి రైతాంగానికి వెన్నంటి ఉంటున్నట్లు పేర్కొ న్నారు. గతంలో చంద్రబాబు శిష్యు డు, ఆర్ఎస్ఎస్ కార్యకర్త ఇప్పుడు కాంగ్రెస్ లోనే చేరిన రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందిస్తున్న కరెంటు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ హయంలోనే రైతు ఆత్మహత్యలు అధికంగా నమోదయాయని, ఒకప్పుడు తండ్రి చనిపోతే నీళ్ళు లేకుంటే నీళ్ళ బొట్టు చల్లుకునే దుస్థితి ఉందన్న రేవంత్ రెడ్డి, ఎకరాకు గంట విద్యుత్ ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యానించడం హాస్యస్పదమన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందించి షావుకారి దగ్గరికి అప్పుకు వెళ్ళకుండా పెట్టుబడి సాయం ఏ కారణం చేతనైనా చనిపోతే రైతుకు భీమా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని ఎమ్మెల్యే రవి శంకర్ అన్నారు. అన్నం పెట్టిన వాడిని వదిలి పక్కోనికి పని చేయవద్దని, తాను నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నానని, ఇంకా అభివృద్ధి చేసేందుకు ప్రజల ఆశీర్వాదం కావాలన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలకు నమ్మవద్దని, ఇంకా మిగిలి పోయిన కుల సంఘ భవనాలకు కూడా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు రామలింగా రెడ్డి, మధుసూదన్ రావు, రైతుబంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, కొండగట్టు ఆలయ ధర్మకర్త జున్ను సురేందర్ లు పాల్గొన్నారు.

# వర్షం దాటికి కూలిన ఇంటికి ఆర్థిక సాయం అందజేత

చిగురుమామిడి, ప్రభాతవార్త: చిగురుమామిడి మండలంలో గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి జనజీవనం స్థంభించింది. సుందరగిరి గ్రామంలో కక్కెర్ల రమేష్ అనే యువకుడి ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. కూలిన ఇంటిని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శైలజ గురువారం రోజున పరిశీలించి తక్షణ సాయం కింద తహశీల్దార్ ఆదేశాల మేరకు బాధితుడికి అందజేసినట్లు శైలజ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, భారీ వర్షాలకు నష్టం జరిగినా, ఎవరికైనా ఇబ్బందులు కలిగినా చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వారు టోల్ ఫ్రీ నెంబర్‌కు 9959498818 కాల్ చేసి సమాచారం ఇవ్వవల్సిందిగా రెవెన్యూ శాఖ తెలిపింది. ఇట్టి టోల్ ఫ్రీ నెంబర్ సేవలు 24గంటల పాటు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు.

# పెరుగుతున్న ఎల్ యం డీ నీటిమట్టం

తిమ్మాపూర్,ప్రభాత వార్త: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతోపాటుగా ,మధ్యమానేరు జలశయం నుంచి వస్తున్నవరదతో జిల్లాలోని దిగువ మానేరు జలశయంలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. గురువారం నాటికి ఎల్ యం డీలో 10 టీఎంసీల నీరు చేరింది. పూర్తి సామర్థ్యం 920 అడుగులు కాగా ప్రస్తుతం 900 అడుగులు నీరు ఉందని తెలిపారు. పూర్తి సామర్థ్యం 24.034 టీఎంసీలుకాగా గురువారం సాయంత్రానికి 10.432టీఎంసీల నీరుచేరిందని వెల్లడించారు. జలాశయంలోకి మిడ్ మానేరు నుంచి 9,090క్యూసెక్కుల వరద వస్తుండగా మోయతుమ్మెద వాగు ద్వారా 2,215 క్యూసెక్కులవరద వస్తున్నట్లు వివరించారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాల వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ సూచించారు. వైద్య సిబ్బంది మండల పరిధిలోని గ్రామాలలో ప్రతి మంగళవారం, శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. కావున వివిధ గ్రామాల ప్రజలు నీటి నిల్వ లేకుండా డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రజలను కోరారు. మురికినీటి నిల్వలలో, చెత్తా చెదారాలలో దోమలు గుడ్లు పెట్టి, ఎదిగి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు, మొదలగు వ్యాధులు వ్యాపిస్తాయి కాబట్టి ప్రజలందరూ మురికినీటి నిల్వలు లేకుండా చూసుకొని పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. నీటి నిల్వలు ఉన్నచో వాటిలో కిరోసిన్ కాని, పాడయిన ఇంజన్ ఆయిల్ కాని పోసి దోమల లార్వాలను నివారించాలన్నారు. అలాగే కాచి చల్లార్చిన నీటిని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను భుజించాలన్నారు. వైద్య సిబ్బంది అన్ని గ్రామాలలో అందుబాటులో ఉండి వైద్య సేవలను అందిస్తుందన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా పాముకాటుకు, తేలు కాటుకు, కుక్క కాటులకు కూడా మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాల వల్ల ఈగలు, దోమలు వ్యాపిస్తాయి కాబట్టి బయట ఆహార పదార్థాలను భుజించరాదని సూచించారు. ఆరోగ్యం పట్ల మండల ప్రజలందరూ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

# కీర్తి శరణ్యకు ఆర్థిక సహాయం అందించిన భరోసా స్వచ్ఛంద సంస్థ

ఎలిగేడు,ప్రభాతవార్త :



పేదరికంతో చదువుకునే స్తోమత లేక భవిష్యత్తుపై బెంగ పడుతన్న ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన కీర్తి శరణ్యపై చదువుల కోసం భరోసా స్వచ్ఛంద సంస్థ సభ్యులు విరాళాలు వేసుకొని జమ చేసిన 35 వేల రూపాయలను గురువారం పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ చేతుల మీదుగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి నాగరాజు, తాటిపెల్లి సతీష్‌బాబు, రాసమడుగు లింగారావు, పాత శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బేడీల వేసినోన్ని, వరి వేస్తే ఉరి అన్నోడిని మర్చిపోదామా

**వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ ఆది శ్రీనివాస్**

కథలాపూర్, ప్రభాతవార్త



బేడీలు వేసినొన్ని, వరి వేస్తే ఉరి అన్నోడిని మర్చిపోదామా, రైతులు ఒక్కసారి ఆలోచించాలని కాంగ్రెస్‌పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు కల్లాల్లో పడిగాపులు పడ్డప్పుడు, వర్షాలతో నష్టపోయినపుడు, తాలు తరుగు పేరుతో రైస్‌మిల్లులు, వ్యాపారులు క్వింటాల్‌కు 10కిలోల కోత పెట్టి రైతుల కష్టాన్ని దోచినప్పుడు రైతుల కష్టాలు ప్రభుత్వానికి తెలియలేదన్నారు. రైతులకు లక్ష రుపాయాల రుణ మాఫీ చేయలేదని, యంత్ర సబ్సిడీ, విత్తన సబ్సిడీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. పంట బీమాలేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని గుర్తు చేశారు. ప్రతి రోజు ముగ్గురు రైతులు ఆత్మహత్యల ఎందుకు చేసుకుంటున్నారని, రైతుల ఆత్మహత్యల్లో రెండు స్థానంలో తెలంగాణ ఎందుకు ఉందని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ ద్వారా పేదల భూములు ఈ ప్రభుత్వం గుంజుకుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బా ్లక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, వెలిచాల సత్యనారాయణ, ఎంపీటీసీ పులి శిరీష హరిప్రసాద్, రిక్కల తిరుపతిరెడ్డి, ఎండి. రెహాన్, వాసాల రాజేశం, హైదర్‌పాషా, చాంద్‌పాషా, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

కోరుట్ల, ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి బాటసింగారం వద్ద డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించడానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ అన్నారు. అక్రమ అరెస్ట్‌కు నిరసనగా స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమాలను ప్రశ్నిస్తామనే భయంతో అక్రమ అరెస్ట్ చేయడం అధికార పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు చేసే హక్కు ప్రతిపక్షాలకు ఉందని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే బాధ్యత తమపై ఉందన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే ప్రజలే సరైన బుద్ది చెబుతారని, అరెస్ట్ చేసిన కిషన్‌రెడ్డితో పాటూ బీజేపీ నాయకులను, కార్యకర్తలను బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమల వాసు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, బీజేపీ, బీజేవైయం పట్టణాధ్యక్షులు టివి.శేఖర్, కలాల సాయిచంద్, ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, నాయకులు మాసం ప్రసాద్, సోరుపాక రమేష్, నరేందర్‌లతో పాటూ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండలంలోని సిరికొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బాట సింగారంలోని డబుల్‌బెడ్ ఇండ్లను పరిశీలించడానికి వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు



కిషన్‌రెడ్డిని, పార్టీ ఎమె ్మల్యేలను అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లను అందజేయాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్, వినోద్‌రెడ్డి, ప్రకాష్, మారుతి, మహేష్, సునీల్, రమేష్, రాజిరెడ్డి, లింగారెడ్డి, రాజన్న, శ్రీకర్ పాల్గొన్నారు.

## గంభీరావుపేట సెస్ ఏఈగా రుషిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల సెస్ ఏఈగా రుషిక గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటీవరకు పనిచేసిన ఏఈ సిద్దార్ధ బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో వేములవాడ ఏఈగా పనిచేసిన రుషిక ఇక్కడికి బదిలీపై వచ్చి చార్జ్‌తీసుకున్నారు. పదనీబాధ్యతలు స్వీకరించిన ఏఈకి సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో సెస్ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై బిఎల్‌ఓలకు శిక్షణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఓటర్ నమోదుపై మండల స్థాయి బిఎల్‌ఓలకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మదుసుధన్‌రెడ్డి మాట్లాడులూ ఇంటీంటా సర్వే నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఏమైన తప్పులు ఉన్నచో వాటిని సరిచేయాలన్నారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో మండల స్థాయి బిఎల్‌ఓలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలోని శ్రీనివాస విజన్ సెంటర్ ఆవరణంలో లయన్స్ క్లబ్ కరీంనగర్ కంటి వెలుగు వారి ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించిన ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబారానికి అనూహ్య స్పందన లభించినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ కంటి వెలుగు సెక్రటరీ తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. వీరు మాట్లాడుతూ ఇందుకోసం 57 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 36 మందికి కంటిలో శుక్లాం పొరలు ఉన్నట్లు గుర్తించి, అందులో 32 మందిని మాత్రం గురువారం రోజున కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి వైస్ చైర్మెన్ చిదుర సురేష్ సహకారంతో ఎలాంటి రవాణా ఖర్చు లేకుండా కంటి ఆఫరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గీకురు రవీందర్, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, నవాబుపేట ఉపసర్పంచ్ ఎలగంధుల రాజయ్య, అంజలి, సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యాత్రకుతరలిరండి

ఎలిగేడు,ప్రభాతవార్త :

నూటికి ఎనభై ఐదు శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం అందించేందుకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ చేపట్టిన రాజ్యాధికార యాత్రకు బహుజనులు అధిక సంఖ్యలో తరలిరావాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మారం సతీష్ యాదవ్ అన్నారు. గురువారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 22న బురహానిమీయాపేటలో ప్రారంభమై సుల్తాన్‌పూర్,లాలపల్లి,ఎలిగేడు,ధూళికట్ట,ముప్పిరితోట,రాములపల్లి వరకువ యాత్ర కొనసాగుతుందన్నారు. బిఈ సమావేశంలో బాసంపెల్లి నగేష్,ఇరుగురాళ్ల సాగర్,ముత్యం రంజిత్,నెరువట్ల మల్లేశం,దుబాస్ తిరుపతి,బహుజన సమాజ్ పార్టీ మహిళా కన్వీనర్ భూస శారధ,హల్లి రమేష్,కనకం విజయ్,కాల్వల చిన్న సత్తిలు పాల్గొన్నారు.




## పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఇండ్లు లేని పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు, పట్టాలను కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల కొరకు వేలాదిమంది దరఖాస్తులు చేసుకుంటే వందల మందికి మాత్రమే డబుల్ బెడ్‌రూంలు వచ్చాయని, మిగతా నిరుపేదలకు డబుల్ బెడ్ రూం రాక ఆందోళనకు గురవుతున్నారన్నారు. నిరుపేదలకు ఇళ్లు, స్థలాలు ఇవ్వకుంటే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెడ్డు శేఖర్, మహమ్మద్ ముజాహిద్, మారంపల్లి శ్రీధర్, సంజీవ్, అర్జున్, రాము తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆయా మరణిస్తే పట్టించుకునే వారు లేరా..?

కోరుట్ల, ప్రభాతవార్త



మెట్‌పల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కోరుట్ల అర్బన్ మార్కండేయ వీధి-1 కేంద్రంలో పనిచేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఆయా భోజ గత 20సంవత్సరాల నుండి ఐసీడీఎస్‌లో సేవలందించి అనారోగ్యంతో మృతి చెందందని, ఆమెను పట్టించుకునే వారే కరువయ్యారని అంగన్‌వాడీ లీడర్ సాయిఈశ్వరి అన్నారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ ఆయా మరణ వార్త విని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిని కనీసం కన్నెత్తి చూడడం లేదని, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ దాహన సంస్కరాల కింద మానవత్వంతో ఇవ్వాల్సిన డబ్బులు కూడా దహన సంస్కారానికి ఇవ్వలేదన్నారు. తెలంగాణ అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్, ఆయా మానవత్వంతో ఆయా మరణాన్ని తట్టుకోలేక ఆర్థిక సహాయం కింద రూ. 20వేలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్‌గా శ్రీనివాస్

కోరుట్ల, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్‌గా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది సుతారి శ్రీనివాస్‌ను నియమిస్తూ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ బి.ప్రవీణ్‌కుమార్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తమ నాయకులపై అక్రమంగా నమోదయ్యే వారికి అండగా వుంటూ న్యాయపరమైన సూచనలందిస్తామన్నారు. తన నియామానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా కన్వీనర్ ప్రవీణ్‌కుమార్, నియోజకవర్గ ఇంచార్జీ సుఖేందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

జగిత్యాల వార్త

# అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శం తెలంగాణ

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అభివృద్ధి,సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 1 వార్డుకి చెందిన పల్లపు కుమార్,వల్లేపు శ్రీకాంత్,శ్రీకాంత్ దావీద్‌లు కౌన్సిలర్ కుసరి అనిల్,రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు వల్లేపు మొగిలిల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా జగిత్యాల పట్టణ శుభమస్తు కన్వెన్షన్‌లో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్.ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చేరికలు జరుగుతున్నాయని,కెసిఆర్ నాయకత్వాన్ని యువత బలపరుస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో 16 లక్షల మందికి పీజు రీయింబర్స్మెంట్ చేశామని,5 లక్షల మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలల నాణ్యమైన విద్య నాణ్యమైన వసతి,రాష్ట్రంలో మొత్తంగా 47 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం ద్వారా లబ్ది పొందుతున్నారని అన్నారు.నియోజకవర్గ పరిధిలో 9 గురుకుల పాఠశాలలు,జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రైవేట్ రంగంలో ఐటీ శాఖ మంత్రి కృషితో 15 లక్షల పైగా యువత ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు.బిసి కుల వృత్తులు సహకారానికి ప్రోత్సాహకంగా ఈనెల 300 మందికి వచ్చేనెల నుండి 400 మందికి చొప్పున పంపిణీ చేయనున్నామని అన్నారు.జగిత్యాలలో నిర్మిస్తున్న 4500 డబుల్ బెడ్‌రూంకు గతంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల మధ్య తేడా ప్రజలు గమనించాలని ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయి,పట్టణ పార్టీ నాయకులు సమిండ్ల శ్రీనివాస్,అడువల జ్యోతి,బాలే శంకర్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,ఉప అధ్యక్షులు ఒల్లెం మల్లేషం,దుమాల రాజ్ కుమార్, తాజ్,యూత్,కార్మిక,బిసి,ఎస్సీ,సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు కత్రోజ్ గిరి,గిరి,శెట్టి శ్రీనివాస్,లవంగ రాజు,పవన్,కౌన్సిలర్ ఫోరం జిల్లా అధ్యక్షులు పాంబల రామ్‌కుమార్,రాష్ట్ర ఉప అధ్యక్షులు బోడ్ల జగదీష్,నాయకులు, కౌన్సిలర్‌లు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ సిఐగా నాగేశ్వర్ రావు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌గా కదిరి నాగేశ్వర్‌రావు నియామకమయ్యారు.గురువారం నాగేశ్వర్‌రావు ఎస్బీఐగా బాధ్యతలు స్వీకరించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్‌రావు పూల మొక్కను అందజేయగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

# క్రికెట్ కిట్స్ అందించిన నాయకులు గౌతమ్‌రెడ్డి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని దబ్బుతిమ్మయ్యపల్లి గ్రామ నాయకులు గౌతమ్‌రెడ్డి గురువారం యువత క్రీడారంగంలో ముందుండాలని ప్రోత్సహిస్తూ ఏడు వేల రూపాయల విలువగల క్రికెట్ ఆట వస్తువులు బ్యాట్లు,బాల్స్ సెట్,వికెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువకులు సంజీవరెడ్డి నరేందర్‌రెడ్డి, తిరుపతి,సుమన్, వినోద్, పవన్,మధు,జాన్,నవీన్,సాయి,విజయ్,తరుణ్,సోమన్,గౌతమ్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా బిజెపి నాయకులు రాస్తారోకో

జగిత్యాల,ప్రభాతవార్త :



రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో నిర్మించబడుతున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పరిశీలనకు వెళ్లిన కేంద్రమంత్రి,భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కిషన్‌రెడ్డిని అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్‌మోహన్ మాట్లాడుతూ పేదలకు అందాల్సిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను తక్షణమే నాణ్యతతో కూడిన నిర్మాణంతో అందించాలని లేనట్లయితే పేదల పక్షాన బిజెపి ఉద్యమాన్ని చేసి ఆ ఇండ్లను పేదలకు అందేలా పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కృష్ణహరి,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్,జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్,పట్టణ ఉపాధ్యాక్షులు మల్లేషం,పవన్‌సింగ్,సారంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్,పులి శ్రీధర్,దీటి వెంకటేష్,నక్క జీవన్,బాసెట్టి ప్రభాకర్,జున్ను రాజేంధర్, రవితేజ,వినీత్,బాపురపు గంగన్న,బాపురపు శేఖర్,రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మాతా శిశువు ఆసుపత్రి సూపరిండెంట్ జిల్లా వైద్య అధికారిని బదిలీ చేయాలి

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సూపరిండెంట్ రాములు అలాగే జిల్లా వైద్యాధికారి శ్రీధర్‌లను బదిలీ చేయాలని టిఆర్‌నగర్‌కు చెందిన తోట మోహన్ అనే వ్యక్తి గురవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మాతా శిశు ఆసుపత్రిలో గర్భిణీలు మృతి చెందుతున్నారని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని వీరిద్దరిపై జిల్లా కలెక్టర్‌కు రెండు సార్లు పిర్యాదు చేశానని ఇప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# కిషన్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

కేంద్ర మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన భారత్ సురక్ష సమితి నాయకులు.రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన డబుల్ బెడ్‌రూం హామీలను తుంగలో తొక్కుతూ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతూ మరోసారి గద్దెనెక్కాలని చూస్తున్న ముఖ్యమంత్రి తీరుకు నిరసనగా రాష్ట్ర బిజెపి చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్లపై బిజెపి పోరుబాట నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకే పోలీసులతో అక్రమంగా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని అరెస్టు చెయ్యడం అప్రజాస్వామ్యం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా కార్యదర్శి అక్కినాఎల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, సిరిపురం గంగారాం, యన్నమనేని శ్రీనివాస్ రావు,జనార్ధన్‌రెడ్డి,చందా సుగుణాకర్‌రావు,బండి సత్యనారాయణ,బశెట్టి దుబ్బరాజం,నరేందుల శ్రీనివాస్,బొందుకూరి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసి బస్సులను పునరుద్దరించండి

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల మండలంలోని పూడుర్ గ్రామానికి సుమారు మూడేళ్లుగా వేములవాడ నుంచి జగిత్యాలకు, జగిత్యాల నుండి వేములవాడకు ఆర్టీసి బస్సులను సంబంధించిన అధికారులు నడపకపోవడంతో మండలంలోని ఏడు గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.వేములవాడ డిపోకు చెందిన బస్సులు ఆరు టిప్పులు మండలంలోని చెప్యాల,కొడిమ్యాల పూడూర్ మీదుగా జగిత్యాలకు వెళ్లడంతో పూడూర్ నమిలికొండ అప్పారావుపేట, గౌరాపూర్, నరసింహులపల్లి, గోపాల్ రావుపేట,ఆరేపల్లి గ్రామాల ప్రజలకు విద్యార్థులకు రాకపోకలు సాగించు వివిధ శాఖల అధికారులకు మండల కేంద్రమైన కొడిమ్యాలకు రావాలన్న వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లాలన్న సౌకర్యంగా ఉండేది గతంలో జగిత్యాల నుండి బయలుదేరిన వేములవాడ బస్సు పూడూర్ నుంచి కొడిమ్యాల చెప్యాల మీదుగా వేములవాడకు వెళ్లడంతో ఈ ఏడు గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉండేది.ప్రస్తుతం వేములవాడ డిపో బస్సులను పూ దుర్ మీదుగా కాకుండా మండలంలోని నాచుపల్లి గ్రామం నుంచి నడపడంతో తాము ఇబ్బందులు పాలవుతున్నామని ఈ గ్రామాల ప్రజలు వాపో తున్నారు.ప్రజల ఇబ్బం దులు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసి అధికారులు మండలంలోని చెప్యాల కొడిమ్యాల పూడూర్ మీదుగా జగిత్యాల వరకు జగిత్యాల నుండి పూడూర్,కొడిమ్యాల మీద చెప్యాల మీదుగా వేములవాడ వరకు బస్సులు నడపాలని కోరారు.



# బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షునికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం కేక్ కట్ చేయించి సతీష్ గౌడ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెన్నం రవీందర్, వాసు, అఖిల్, నిఖిల్, లవన్ కుమార్, సముద్రాల రాజ్‌కుమార్, సతీష్, కోట సమ్మయ్య, కల్యాణ్, మనోజ్, ఫహీం భాయ్, జావిద్, శ్రీకాంత్ గౌడ్, మనోజ్ గౌడ్, మహమ్మద్ రఫీక్, బాలసాని శ్రీనివాస్, శివ, కొంకటి తిరుపతి నాయకులు తదితరులున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మానకొండూర్, ప్రభాతవార్త :

కిషన్‌రెడ్డిని ప్రభుత్వం అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ పేదప్రజలకు డబల్ బెడ్ రూమ్ మంజూర్ చేస్తామని, హామీ ఇచ్చి కాలయాపై చేస్తున్న బాటసింగారానికి బయలుదేరిన కేంద్రమంతి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ప్రభుత్వం అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్‌వర్మ, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, రావుల శంకరాచారి, లక్ష్మణాచారి, మండల ప్రధాన కార్యదర్శి సొన్నకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, కార్యదర్శి కనుకుంట్ల ఆంజనేయులు, కోశాధికారి మీసా రమణయ్య, నాయకులు మాచర్ల కోటేశ్వర్, అడప రవి, ఆరెల్లి శ్రీహరి, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, మార్కొండ రమేష్‌పటేల్, కిరణ్ పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త



## మల్లాపూర్‌లో మహాత్మ జ్యోతిరామ్ పూలే విగ్రహం ఆవిష్కరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరామ్ పూలే విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీంధర్, ముదిరాజ్ సంఘం గౌరవాధ్యక్షుడు తిప్పనవేని రాజేశం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్, సంఘ అధ్యక్షుడు పల్లి మధు, చెరకు చందు, కల్వకుంట్ల అంజయ్య, తిప్పనవేని రాజు, ఎంపిటిసి 2 మర్రిపెల్లి సత్తమ్మ మల్లయ్య, మల్లాపూర్ ముదిరాజ్ సింహాసేన యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విధించిన నిర్ణీత ఫీజు మాత్రమే మున్సిపల్‌లో చెల్లించాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఇంటి పర్మిషన్, ఇంటి నెంబర్‌లకు ప్రభుత్వ ఫీజు మాత్రమే మున్సిపల్ కార్యాలయంలో చెల్లించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ తెలిపారు. గురువారం మెట్‌పల్లి మున్సిప్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇంటి పర్మిషన్, ఇంటి నంబర్‌లు పొందెందుకు ప్రభుత్వం విధించిన నిర్ణీత ఫీజు మాత్రమే చెల్లించాలని ప్రజలు ఏదైనా పని నిమిత్తం మున్సిపల్ కార్యాలయంకు వెళ్ళే సమయంలో దళారులను ఆశ్రయించవద్దని తెలిపారు. మ్యూటేషన్, పే లైసెన్స్, పుట్టిన, మరణ ధృవీకరణ పత్రాలకు



ప్రభుత్వం నిర్ణయించిన మున్సిపల్ ఫీజు కంటే ఎక్కువ ఏ ఆధికారికి ఇవ్వవద్దని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సంబంధించిన అధికారులు ఏవరైనా వసూళ్ళకు పాల్పడితే అట్టి ఉద్యోగుల వివరాలు సెల్ నెంబర్ 9866638585కు అందించాలని తెలిపారు.

## గొర్రెల పెంపకం దారుల సహాకార సంఘం అధ్యక్షునిగా ఎగిత రవీందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:


గొర్రెల పెంపకం దారుల సహాకార సంఘం అధ్యక్షునిగా ఎగిత రవీందర్ విజయం సాధించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలో గల ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహాకార సంఘం కురుమ, గొల్ల కు సంబంధించిన ఎన్నికలు వెటర్ని హస్పటల్ లో పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించారు. 294 ఓట్లు ఉండగా 260 ఓట్లు పోల్ అయ్యాయి. ఏడు డైరెక్టర్లు ఉండగా రెండు డైరెక్టర్ స్థానాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐదు డైరెక్టర్లకు పోటీ ఉండగా 10 నామినేషన్లు వేశారు. 5గురు గెలుపొందారు. గెలుపొందిన డైరెక్టర్లు కొమ్ము నరేష్ 135, ఎగిత రవీందర్ 126, గుత్తి కుమారస్వామి 120, దయ్యాల సదానందం 124, కొమ్ము లక్ష్మణ్ 119 ఓట్లతో గెలుపొందారు. గురువారం డైరెక్టర్లు అందరూ కలిసి ప్రెసిడెంట్ గా ఎగిత రవీందర్ ను, సెక్రటరీ కొమ్ము నరేష్ ఎన్నుకున్నారు. డైరెక్టర్లు గా గుత్తి కుమారస్వామి, కొమ్ము నీల, దయ్యాల సదానందం, కొమ్ము లక్ష్మణ్, కోరే లక్ష్మి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగిత అశోక్, ఎగిత కొమురయ్య, రాజేందర్, కుమార్, కొమురయ్య, రవి, రాజు, శ్రీకాంత్, సమ్మయ్య, సుధాకర్, శ్రీకాంత్, అఖిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు పంటలు కావాలా.... మూడు గంటలు కావాలా...?

**- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:

మూడు పంటలు కావాలా... మూడు గంటల విద్యుత్ కావాలా... మతం పేరిట మంటలు కావాలా....? మీరే ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామ క్లస్టర్ లో నగురం, నాగారం, వావిలాల, పాపక్కపల్లి గ్రామ రైతులు, ప్రజలు రైతు వేదికలో గురువారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ పై చేసిన వ్యాఖ్యలను నిరసనగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హజరై రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... రైతుల సంక్షేమం కోసం ఆలోచించే గొప్ప నాయకుడు మన సిఎం కేసీఆర్ అని కొనియాడారు. నేనుమాటల మనిషిని కాదని చేతల మనిషిని అని నన్ను ఆదరించి ఒక్క అవకాశం ఇవ్వండని, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని అన్నారు. కాంగ్రెస్ లాంటి దుష్టశక్తులు ఎన్ని వచ్చినా రైతులను కాపాడుకునే నాయకుడు కేసీఆర్ ఉన్నడని, ఇది రైతు రాజ్యం, రైతే రాజు అన్న సిఎం కేసీఆర్ అని మీరు ఆలోచించాలని కోరారు. రైతులందరూ రాత్రులంతా కరెంటు కోసం పడిగాపులు గాసిన రోజులు చూసామని తెలంగాణ ఉద్యమమే కరెంటు మీద పుట్టిందని, రైతులను కాల్చి చంపింది చంద్రబాబు నాయుడు కాదా అని ప్రశ్నించారు. 2001 నాడు కరెంటు కోసం ఉద్యమం ఎత్తుకున్నది సిఎం కేసీఆర్ కాదా...??? అని మీరే చెప్పాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా హుజురాబాద్ నియోజకవర్గానికి ఒక లక్ష 17వేల ఎకరాలకు నిరందిస్తున్న వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. చిల్లరగా సోషల్ మీడియాలో ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్నరని, సర్వేలో నేను గెలుస్తా అని తెలిసి జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. నాకు ఒక్క ఛాన్స్ ఇవ్వండని అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అన్నారు.



ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకట రెడ్డి, వావిలాల గ్రామ సర్పంచ్ జక్కెన శ్రీలత సత్యం, వావిలాల ఎంపిటిసి మర్రి మల్లేశం, నగురం గ్రామ సర్పంచ్ సుంకిశాల పద్మ రాజేశ్వర్ రావు, నాగారం గ్రామ సర్పంచ్ రాజ కొమురయ్య, పాపక్కపల్లి గ్రామ సర్పంచ్ మహేందర్, జమ్మికుంట మండల కో ఆప్షన్ సభ్యుడు రఫీక్, జమ్మికుంట మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కనపర్తి లింగారావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పథకంపై సిఎం కెసిఆర్ చూపించేది సవతి ప్రేమే...

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



సిఎం కెసిఆర్ ఆరోగ్యశ్రీ పథకంపై సవతి ప్రేమ కనబరుస్తున్నారాని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తెలిపారు. గురువారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెచ్చిన పథకాలు అద్భుతమని వాటి అమలులో పిచ్చి బేషాజాలు లేవని అసెంబ్లీ వేదికగా గొప్పలు చెప్పిన సిఎం కెసిఆర్ ఇన్నాళ్ళు చెప్పింది ఒకటి చేసింది ఇంకొకటన్నారు. పైకి కపట ప్రేమ నటిస్తూ లోపల కాలకుట విషాన్ని కెసిఆర్ చిమ్మాడాని సంజీవినలా పనికొచ్చే రాజీవ్ ఆరోగ్యశ్రీని కోమాలో పెట్టి అనారోగ్యశ్రీగా మార్చి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దూరం చేశాడాని ఏటికేటా బిల్లులు చెల్లించక రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరు చెప్తేనే కేసులు పట్టకుండా చేశాడాని కంటికి పంటికి జబ్బు చేస్తే ఢిల్లీకి, కార్పొరేట్ దవాఖానకు పరుగులు పెట్టే కెసిఆర్, పేదొడికి దక్కాల్సిన కార్పొరేట్ వైద్యాన్ని దూరం చేశాడాని ఉచిత వైద్యం అందించాల్సిన సర్కార్ దవాఖానాలకే పథకాన్ని పరిమితం చేసి తొమ్మిదేండ్లుగా రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేయకుండా లక్షల మంది ప్రాణాలు తీసిన పాపం కెసిఆర్‌ది అని, కరోనాలాంటి విపత్కర పరిస్థితిల్లోను బకాయిలను చెల్లించకుండా వేలాది మంది పేదల చావులకు ప్రత్యక్ష కారకుడయ్యాడాని సిఎం కెసిఆర్‌ను దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వస్తే ఆరోగ్యశ్రీ రూ.5లక్షల ప్రీమియం చెల్లిస్తామని అనడంతో కెసిఆర్ రూ.2లక్షల నుండి ప్రీమియాన్ని రూ.5లక్షలకు పెంచిండని పని చేయని పథకానికి అంకెల్లో ప్రీమియం పెంచి ఏదో ఉద్దరించినట్లు ఇప్పుడు బిల్లవులు ఇస్తున్నాడాని ఎన్నికల జిమ్మిక్కులు పక్కన పెట్టి ప్రజల ప్రాణాలతో నీచ రాజకీయం మానుకోని తక్షణం ఆరోగ్యశ్రీని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని, ఆసుపత్రులకు ఉన్న పెండింగ్ బకాయిలు 800కోట్లు చెల్లించి ఇచ్చిన మాట ప్రకారం రూ.5లక్షల ప్రీమియాన్ని అపకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం ప్రశాంత్, కోరె రాజ్‌కుమార్, నీరటి రాజు, బండమీది గంగాధర్, రవి కిషోర్, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అక్రమ ఆరెస్ట్ అప్రజాస్వామికం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



డబుల్ బెడ్ రూం ఇళ్ళను సందర్శించడానికి వెళ్తున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా ఆరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డిలు తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అక్రమ అరెస్ట్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బిజెపిశ్రేణులు టిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ మేరకు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో వైఫల్యాలను బిజెపి ప్రభుత్వం ఎండగడుతున్న తరుణంలో తట్టుకోలేని టిఆర్ఎస్ ప్రభుత్వం ఇలా అక్రమఅరెస్ట్‌లకు పాల్పడుతున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు గమనించాల్సింది ఏమిటంటే తెలంగాణాలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని నియోజకవర్గంలో ఖచ్చితంగా బిజెపి జెండా ఎగురవేస్తామని సిఎం కెసిఆర్ పతనం ప్రారంభమైందని తెలంగాణ ప్రజలు కెసిఆర్ కుటుంబ పాలనకు చరమ గీతం పాడే సమయం దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, సురభి నవీన్‌కుమార్, జెఎన్.వెంకట్, బిజెవైఎం నాయకులు దొనికెల నవీన్, సుంకెటి విజయ్, గౌతమ్, యాదగిరి, సొరపాక రమేష్, తోకల సత్యనారాయణ, శ్రీరాం శివ, ఆర్మూర్ రంజిత్, లోలపు అనిల్, మహేష్, జుంగుల అనిల్, శ్రీనివాస్, బొడ్ల అనిల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నంలో...

తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బాటసింగారం వద్ద డబుల్ బెడ్ రూం ఇళ్ళను పరిశీలించడానికి వెళ్తున్న తరుణంలో అక్రమగా పోలీసులు అడ్డుకోని ఆరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బిజెపి ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపి టిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు పంతంగి వెంకటేష్, సవర్తి వేణుగోపాల్, పుస్త మహేంధర్, గుండేటి శేఖర్, కిషోర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో...

డబుల్ బెడ్ రూం ఇళ్ళను సందర్శించడానికి వెళ్తున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా ఆరెస్ట్ చేయడంను నిరసిస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం శ్రేణులు పందిరి నాగరాజు, ఎర్ర లక్ష్మి, మంద స్వామి, అంజమ్మ, దేవయ్య, వేంకటేష్, గంగాధర్, ఎర్ర రాజు, మహేష్, శ్రీనివాస్, జలపతి, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం భవనానికి భూమి పూజ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 22వార్డు లో అంబేద్కర్ యువజన సంఘం భవనం,మహిళ సంఘం భవనం నిర్మాణానికి భూమి పూజ వార్డు కౌన్సిలర్ కల్లూరి లత అధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అన్ని మతాల వర్గాల వారి మనోభావాలను గౌరవవిస్తూ ప్రభుత్వ పరంగా అయా వర్గాల అభివృద్ధికి కృషి చేస్తు అదర్శవంతమైన లౌకిక రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లున్నారు.వార్డులో 34లక్షల వ్యయంతో ఏకలవ్య కాలని కమ్యూనిటీ హాల్,అంబేద్కర్ యువజన సంఘం, మహిళ సంఘం భవనాల నిర్మాణానికి నిదులు మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, గడ్డం నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిందం చక్రపాణి, డిఈ ప్రసాద్, ఏఈ వెంకటేష్, నరసింహస్వామి, నాయకులు మదు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన పెంటి వాగు వంతెన

**-రెండు రోజులుగా నిలిచిన రాకపోకలు**

**-మరమ్మతులు చేపట్టని అధికారులు**

**-చుట్టూ తిరిగి వెళ్లుతున్న బస్సులు,వాహనాలు**

కోనరావుపేట,ప్రభాతవార్త



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వంతెన కూలింది. దీంతో సిరిసిల్ల నుంచి మరిమడ్లకు వెళ్లె ప్రధాన రహదారి కొండాపూర్ గ్రామ శివారులో గల పెంటి వాగు కూలింది. రెండు రోజులుగా ఈ దారి వెంట వెళ్లె బస్సులు, వాహనాలు కోనరావుపేట మీదుగా వెళ్లడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురిఅవుతున్నారు. కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ శివారులో గల సిరిసిల్ల-మరిమడ్ల గ్రామాలకు వెళ్లె ప్రధాన రహదారి వద్ద ఉన్న పెంటి వాగు కూలిపోయి, రాకపోకలకు ప్రమాదంగా మారడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రతి వాన కాలం ఈ ప్రాంతంలో వంతెన కూలడంతో తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టడం రాకపోకలు సజావుగా సాగేవి. కాగా ఈ సారి కూడా కురిస్తున్న వర్షాలకు సైతం తిరిగి వెంతన కూలడంతో వాహనాల రాకపోకలు అంతరాయం వాటిల్లింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కూలిన వంతెనకు మరమ్మతులు చేపట్టి,వాహనాల రాకపోకలను యధావిధిగా సాగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సెస్ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన విష్ణు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలో పని చేసిన సెస్ ఎఈ మహేష్ బదిలీపై వెళ్ళగా నూతన సెస్ ఏఈగా విష్ణు సెస్ డైరెక్టర్ సందువట్ల అంజిరెడ్డి, సెస్ ఎడి మహేందర్‌ల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. డబ్ల్యూఏఓగా పి.వెంకటేష్, జెఓగా సతీష్‌లు కూడా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల సెస్ ఏఈలు రుషిక, సుష్మా, అరవింద్, రాకేష్, సిద్ధార్థ్, మహేష్, పృథ్వీధర్‌లు హాజరయ్యారు. ముస్తాబాద్ మండల ఏఈ విష్ణుతోపాటు అతిథులుగా వచ్చిన వారందరినీ సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి శాలువాతో సత్కరించి మొక్కను బహుకరించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో మండలంలో పని చేసిన ఏఈ మహేష్‌తోపాటు వివిధ మండలాల ఏఈలు అంజిరెడ్డికి శాలువా కప్పి మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులున్నారు.

## రాష్ట్రంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ బిఆర్ఎస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



రాష్ట్రంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. పట్టణంలోని 39వార్డులో పార్టీ కార్యకర్తల సమావేశం,బూత్ కమిటీ నియమకం పార్టీ అధ్యక్షుడు జిందం చక్రపాణి నియమించారు.ఈ సందర్భంగా దేశంలోనే బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఏ పార్టీ ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు.వార్డులో 100 మందికి ఒక బూత్ కమిటి నియమించుకోవడం జరుగుతుందని అన్నారు. బూత్ కమిటి నాయకులు ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆకునూరి శంకరయ్య, రమేష్, నాయకులు బొల్లి రామ్మోహన్,బత్తుల వనజ, మ్యాన రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఐ యూనిట్లు యజమానులను ఆదుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



బతుకమ్మ చీరలను త్వరగా అర్డర్ పూర్తి కావలని మధ్య తరగతి యజమానులు ఎస్ఎస్ఐ యూనిట్లను పెట్టుకోవడం జరిగిందని బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అన్నారు. ఎస్ఎస్ఐ యునియట్ విద్యుత్ చార్జిలను ప్రభుత్వ భరించుకోవాలని జౌళి శాఖ అధికారులకు వినతి పత్రం బిజెపి పట్టణ అధ్యక్షుడు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్డర్ త్వరగా పూర్తి కావలని ఉద్దేశ్యంతో సోసైటిలో ఉన్న మధ్య తరగతి యజమానులు ఎస్ఎస్ఐ ఏర్పడుచుకోని సోసైటిలకు సంబందం లేకుండా అర్డర్లు చేసుకోవచ్చని యూనిట్లు ప్రోత్సహించి తర్వాత సబ్సిడి విద్యుత్ ఉండదని అనడం జరుగుతుందని అన్నారు. మంత్రి కేటిఆర్ స్పందించి ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదేపు రవీందర్, కైలాస్, నరేష్, రామకృష్ణ, శ్రీహరి, సదానందం, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ప్లానింగ్ క్యాంప్ విజయవంతం

కోనరావుపేట,ప్రభావార్త



కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఫ్యామిలీ ప్లానింగ్ క్యాంప్ విజయవంతమైనట్లు మండల వైద్యాధికారి వేణుమాధవ్ తెలిపారు. గురువారం నిర్వహించిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం మండలం నుంచి 19 మంది పురుషులు వచ్చారని అన్నారు. వారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సర్జన్ డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్‌లు విజయవంతం అయ్యాయని అన్నారు. ఈ క్యాంప్‌లో డీపైఎస్‌వో పద్మయ్య,సూపర్‌వైజర్‌లు శ్రీదేవి,రషీద్,స్టాఫ్ ఊహాశ్రీ,శ్రీధర్‌లు ఉన్నారు.

## కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలోని రాగినేడు గ్రామంలో సిడిపి నిధుల ద్వారా 10లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి, ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా 10లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమారస్వామి, ఎంపిటిసి నిర్మల శ్రీనివాస్, కాల్వ శంకర్, పడాల తిరుపతి, పడాల జగన్నాథం, తోడేటి తిరుపతి, ముత్యం భూమయ్య, బుర్ర అంజయ్య, మధురయ్య, నర్సయ్య, రాయమల్లు, పరుశరాం, రాములు, గౌడ కులస్తులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.




## బిఎల్‌వోలకు శిక్షణ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్‌వోలకు గురువారం కొత్త ఓటర్ల నమోదుపై మాస్టర్ ట్రేనర్స్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేయాలని బిఎల్‌వోలకు సూచించారు. ఓటరు కార్డుల్లో అడ్రస్ మార్పులుంటే ఆయా గ్రామాల్లో ఉన్న బిఎల్‌వోలకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ చైతన్య, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్, మాస్టర్ ట్రెనర్స్ శివ ప్రసాద్, రమేష్, ఆర్ఐలు అనిల్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ రామ్‌రెడ్డి, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

పెగడపల్లి - ప్రభాతవార్త :



పెగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటిని గురువారం మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ అధ్వర్యంలో ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా చాట్ల ప్రశాంత్, ఉపాధ్య క్షులుగా కట్ల విష్ణు, నేదరి మల్లేశం, ప్రధాన కార్యదర్శులుగా కొత్తపెల్లి విజయ భాస్కర్, ఐలేని వంశీదర్ రావు, అధికార ప్రతినిధిగా లింగంపెల్లి సత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా బండా అంజయ్య, పుల్ల శేఖర్, నేరెళ్ల రాజేశం, రాచకొండ లక్ష్మణ్, బోగ అశోక్, గంధ్ర శీనివాస్ రెడ్డి, దిండిగాల రాజు, మక్కపెల్లి రాజేశం, కొండ రామగౌడ్‌లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒరుగల శ్రీనివాస్, చాట్ల విజయ భాస్కర్, ఆకుల విష్ణు, వడ్లూరి ప్రవీణ్‌కుమార్, చెట్ల కిషన్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ హాస్టల్స్‌లో మౌళిక వసతులు కల్పించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



జిల్లాలోని సంక్షేమ హాస్టల్లో మౌళిక వసతులతో,అద్దె భవనాలలోని హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగురి రంజిత్ డిమాండ్ చేశారు. గురువారం సంక్షేమ హాస్టల సందర్శనను ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్స్‌లు సమస్యలకు వలయంగా మారాయని అన్నారు.రాష్ట్ర ప్రభు త్వం విద్యార్థులను పూర్తిగా విస్మరిస్తుందని అన్నారు.విద్యార్థులకు మెస్ చార్జిలు పెంచాలని అన్నారు.జిల్లా కేంద్రంలోని బీసి సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటు భయపడుతు జీవనం సాగిస్తున్నారని అన్నారు. భవనం శిథిలావస్థకు చేరడం వల్ల భవనం పెచ్చులు పడి విద్యార్థుల తలలు కుడా పగిలాయిని అన్నారు. అధికారులు స్పందించి నూతన భవనంలోకి విద్యార్థులను తరలించాలని లేకుంటే తీవ్ర ప్రమాదం గురి అయ్యే పరిస్థితి ఉందని అన్నారు.భారి వర్షాలు ఉన్నందున భవనం సురక్షితంగా ఉండదని అన్నారు.

# చిన్నారుల జీవితంలో ముస్కాన్

## - బాలల విముక్తికి స్మైల్



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** చిన్నారులు చదువుకోవాల్సిన సమయంలో కొందరు పనుల్లో నిమగ్నమై కూలీలుగా మారుతున్నారు. పరిశ్రమల్లో, వ్యవసాయ కార్మికులుగా వారి జీవితాలు మగ్గుతున్నాయి. ఈ చిన్నారుల జీవితాల్లో చిరునవ్వులు నింపేందుకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. బాల కార్మికులుగా చిన్నారులను పనుల్లో పెట్టుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు మరియు ఇతర శాఖల సమన్వయంతో 2017లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా పోలీసుశాఖ ఎంతోమంది చిన్నారులకు విముక్తి కల్పించారు. 2017 నుండి ఇప్పటివరకు 485 మంది బాలురులను, 102 బాలికలను మొత్తం 587 చిన్నారులను రక్షించారు. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం చేపట్టింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు వాటి అమలుకు అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. 18 ఏళ్ల వయస్సులోపు బాల బాలికలతో వెట్టిచాకిరి, బలవంతంగా భిక్షాటన చేయించడం, వీధి బాలలు, బడి మానేసిన పిల్లలు, లైంగిక హింస మరియు శారీరక శ్రమ దోపిడీ, సంచార జాతికి చెందిన పిల్లలు, తప్పిపోయిన బాలలు, బాల్యాన్ని సురక్షితంగా ఉంచడమే ఆపరేషన్ ముస్కాన్ ముఖ్య ఉద్దేశ్యం. చిన్నారులను ఇలా గుర్తించిన వారిని తల్లిదండ్రుల వద్దకు చేరుస్తారు. పిల్లలు పనికి వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. అనాథ పిల్లలను సంక్షేమ వసతి గృహాలకు తరలిస్తున్నారు. పోలీసుశాఖ, ఇతరశాఖల సమన్వయంతో ఏటా జులై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ జనవరి 2 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా ఇల్లంతకుంట మండలంలో అధికారులు తనిఖీ చేయగా ఆటో మొబైల్ షాపులో పనిచేస్తున్న బాలుడిని గుర్తించారు. షాపు యజమానిపై కేసు నమోదు చేశామని అధికారులు తెలిపారు. బాల కార్మికులకు సంబంధించి కేసులు నమోదు చేసే అంశాల్లో రెండు రకాల చట్టాలను ప్రధానంగా పరిగణలోకి తీసుకుంటారు. 14 ఏళ్లలోపు చిన్నారులైతే బాండెడ్ లేబర్ చట్టం, 18 ఏళ్లలోపు వారైతే ప్రొఫెషన్ ఆఫ్ చైల్డ్ లేబర్ చట్టం ప్రకారం చర్యలు చేపడతారు.

### పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు

**-పి.లక్ష్మీరాజం, రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమశాఖ అధికారి**



చిన్నారుల సంక్షేమానికి ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యత తీసుకోవడం అవసరం. సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలను గుర్తించి వారిని రక్షిస్తామని పిల్లల రక్షణ, సంరక్షణ కల్పిస్తాము. బాలలకు కల్పించిన హక్కులకు భంగం కలగకుండా ప్రతిఒక్కరూ కృషిచేయాలి.

# పోలీస్ అధికారులు నిస్పాక్షపాతంగా వ్యవహరించాలి

**రాజకీయ అనుబంధ సంస్థతో పోలీసులు కలిసి పనిచేయడం ఆక్షేపనీయం**
**నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటివి చూడలేదు.**
**నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం సబబే**
**పోలీసుల తీరుపై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తాం**
**పోలీసులు స్వతంత్ర్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తే స్వాగతిస్తాం**
**త్వరలో మరో ఎపిసోడ్ విడుదల చేస్తామని వెల్లడి**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలో అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం ప్రధాన భాధ్యతని అటువంటి సమయంలో జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులు రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత ఆధ్వర్యంలో నడుస్తున్న ఎల్‌ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్‌తో కార్యక్రమాలు చేపట్టడాన్ని తప్పుపడుతున్నామని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.గురువారం జగిత్యాలలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎన్నికల సంఘం ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వానికి సూచించడంతో ఆ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు.ఎన్నికల్లో రెవెన్యూ,పోలీస్ శాఖలు ప్రధానమైనవని ప్రభుత్వ అధికారులు,రెవెన్యూ పోలీసులు శాఖలు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉండగా ప్రజల్లో అపోహలు కలిగే విధంగా జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులు వ్యవహరిస్తున్నారని జీవన్‌రెడ్డి విమర్శించారు.ఎన్నికల నియామవళి అమలుకు రానున్న తరుణంలో అధికారుల బదిలీల ప్రక్రియ జరుగుతున్న సమయంలో పోలీసులు మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎల్‌ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్‌తో ధర్మపురిలో ఆగస్టు 5న జాబ్‌మేళా నిర్వహించడం రాజకీయాలను ప్రభావితం చేస్తాయని దీన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.రాజకీయాలను ప్రభావితం చేసేలా పోలీసులు,సోషల్ సర్వీస్ సంస్థతో కార్యక్రమం నిర్వహించడం నాలుగు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో చూడలేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు చేపట్టడం వారి హక్కు అని పేర్కొంటూ సేవా కార్యక్రమాలు చేయవద్దని చెప్పడం లేదని,స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడంపై తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని జీవన్‌రెడ్డి తెలిపారు.రాజకీయాలకు అనుబంధంగా ఉన్న సామాజిక సేవా సంస్థలతో ప్రభుత్వ అధికారులు కార్యక్రమాలు చేస్తే రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా, స్వతంత్ర్యంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిచాల్సింది పోయి రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ అనుబంధ సంస్థ ఎల్‌ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్‌తో జిల్లా పోలీస్ శాఖ జాబ్‌మేళా నిర్వహించడం ఆశ్చర్యకరమన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడంతో పోలీసులు స్వతంత్ర్యంగా నిర్వహించాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పనను అభినందిస్తామన్నారు.ప్రభుత్వ అధికార యంత్రాంగం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే అదుపు చేయాల్సిన బాధ్యత జిల్లా స్థాయి అధికారిపై ఉంటుందని చెబుతూ జిల్లా స్థాయి అదికారే నియమాలను ఉల్లంఘించి కిందిస్థాయి అధికారులకు ఏవిధమైన సంకేతాలు ఇవ్వాలనుకుంటున్నారని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.తాము ఏది మాట్లాడిన లికిత పూర్వకంగా ఆధారాలతో మాట్లాడుతామన్నారు.త్వరలో మరో ఎపిసోడ్ విడుదల చేస్తామని వెల్లడించారు.రాష్ట్రంలో అధికారులు,ఉద్యోగులు ఎన్నికల నియమాలు ఉల్లంఘనపై ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు టికాంగ్రెస్‌లో సీనియర్ ఉపాధ్యాక్షులు నిరంజన్ నేతృత్వంలో ప్రత్యేక విభాగం 24 గంటలు పని చేస్తోందని చెప్పారు.అధికారులు ఉద్యోగులు నియమ నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని జీవన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పిసిసి ఎన్నికల ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్,జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,జగిత్యాల మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్,నేహాల్,చందా రాధాకిషన్,మాజీ ఎంపిపి ధర రమేష్‌బాబు,కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్,పిసిసి ప్రచార కమిటీ సభ్యులు ముంజాల రఘువీర్‌గౌడ్,మామిడిపల్లి మహిపాల్,బీరం రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ వెంకటేశ్వర్లును అభినందించిన ఎస్పీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖ అమలు పరుస్తున్న పంక్షనల్ వర్టికల్స్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ మండల ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించి, నామాపూర్, ముస్తాబాద్ గ్రామాల్లో తిరుగుతూ వృద్ధ మహిళలపై గురి పెట్టి వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలు దొంగిలించిన మహిళా నేరస్తురాలు పాటి సునీతను చాకచక్యంగా పట్టుకొని నేరస్తురాలి నుంచి బంగారు ఆభరణాలను రికవరీ చేసేందుకు గాను ప్రాపర్టీ డిటెక్షన్ వర్టికల్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ఐ వెంకటేశ్వర్లును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందించారు. స్టేషన్ సిబ్బంది జి.శ్రీనివాస్, ఎం.చంద్రశేఖర్, సిహెచ్.రాజశేఖర్, డి.దామోదర్‌లను కూడా ప్రశంసిస్తూ రివార్డులు అందించారు. స్టేషన్ ైటర్ వర్టికల్‌లో ప్రతిభ కనబరిచినందుకు ఎస్.కుమార్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.



# మంత్రి కొప్పుల సమక్షంలో పార్టీలోకి భారీ చేరికలు

**- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 100 మంది చేరిక**
**- బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తి - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలోని వైశ్యభవన్‌లో వివిధ పార్టీలకు చెందిన 100 మంది యువకులు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు,గుంజపడుగు గ్రామంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా,మంత్రి వారిని కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు,కార్యక్రమాల పట్ల ప్రతిపక్షాలు తుడిచిపెట్టుకు పోతున్నాయని అన్నారు.ప్రజల ఆకాంక్ష మేరకు స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టి తెలంగాణను అన్ని రంగాల్లో ప్రగతిపథాన నడిపిస్తున్న కెసిఆర్ మహోన్నత నాయకులు అని కొనియాడారు.బిఆర్ఎస్ అంటే తిరుగులేని రాజకీయ శక్తి అని,కాంగ్రెస్,బిజెపిలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయని,ముఖ్యమంత్రి కెసిఆర్ సుపరిపాలనకు అన్ని వర్గాల నుండి సంపూర్ణ మద్దతు లభిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ,జెడ్పిటిసి గోస్కుల జలేంధర్,ఎంపిపి నక్క శంకరయ్య,వైస్ ఎంపిపి ఆవుల సత్యం, గొల్లపల్లి ప్యాక్స్ చైర్మన్, డా.సుంకిసాని రాజసుమన్‌రావు,చందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకటమాధవరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,పట్టణ అధ్యక్షులు పడాల జలేంధర్,యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,మండల యూత్ కన్వీనర్ రాంచందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరోనా సమయంలో దేశాన్ని కాపాడిన పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

**- అసైన్డ్ భూములను ప్రభుత్వమే గుంజుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయిస్తుంది**
**- రాష్ట్రంలో ఇళ్లులేని నిరుపేదలకు 2.60లక్షల ఇండ్లు కట్టిస్తామన్న హామీ పునాదుల దశలోనే ఉంది**
**- జీవో నెంబర్ 46ను సవరించాలి- దళిత బంధును... బిఆర్ఎస్ బందుగా మార్చారు**
**- బిఎస్‌పి చీఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే, రాష్ట్రం వచ్చాక మాత్రం కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పెద్దపల్లి ఎన్ఎస్ గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కోట్ల రూపాయల ప్రజల సంపదను అక్రమంగా దోచుకొని బాగుడపింది ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబమేనని విమర్శించారు. కెసిఆర్ మనువడు రూ.40లక్షల పాకెట్ మనీతో ఓ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే, కనీసం రూ.4 రూపాయలు కూడా ప్యాకెట్ మనీ ఇవ్వలేని దుస్థితిలో పేద వర్గాల వారు బతుకుతున్నారని అన్నారు. టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ కోసం ఆరేళ్లుగా నిరీక్షిస్తున్న అభ్యర్థులకు ఖాళీగా ఉన్న 20వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. 2013లో జిహెచ్‌ఎంసి కాంట్రాక్టు కార్మికుల సభలో రాష్ట్రానికి కాంట్రాక్టు ముఖ్యమంత్రి ఉంటాడా అనే అవహేళనగా మాట్లాడిన కెసిఆర్ అధికారంలోకి వచ్చి 10 ఏళ్లయిన కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉష, జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు, ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా ఇన్‌ఛార్జి బాల కల్యాణ్ పంజా, చంద్రశేఖర్ తదితరులున్నారు.

**పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తాం...** బిఎస్‌పి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తామని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ముసులో వచ్చిన పాస్ పోర్టు దొంగలు, దొంగ నోట్లు చెలామణి చేసే వ్యక్తులకు అధికారమిస్తే పరిస్థితులు ఇలానే ఉంటాయని విమర్శించారు.వచ్చే ఎన్నికల్లో కార్మికుల ఓట్లు కోసం అనేక హామీలు గుప్పిస్తారని, వాటిని నమ్మి ఆధిపత్య పార్టీలకు ఓట్లు వేసి మోసపోవద్దని అన్నారు.

# కంటి ఆసుపత్రిలో గ్రీన్ లేజర్ సేవలు ప్రారంభం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఆర్.వి.కర్ణన్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ నేత్ర వైద్య శాలను సందర్శించి రూ.49.50లక్షల విలువైన అత్యాధునిక నేత్ర పరీక్షల మిషన్‌ను ప్రారంభించారు. ఈ ఎలక్ట్రానిక్ ఉపకరణం ఉపయోగించి మధుమేహ బాధితులు వారి డయాబెటిక్ రేటినోపతీ వ్యాధికి సులభంగా చికిత్స చేయబడుతుంది. కలెక్టర్ కర్ణన్ ఆసుపత్రిలోని పలు ఆధునిక నేత్ర వైదన పరికరాలు అయిన ఓసీటీ మధుమేహ బాధితులకు స్కానింగ్ ద్వారా కంటికి మధుమేహం వలన కలిగే నష్టాన్ని పరీక్షించవచ్చు, ఐఓఎల్ మాస్టర్ ద్వారా రోగికి కంటి ఆపరేషన్ ముందు స్కానింగ్ ద్వారా ఖచ్చింతమైన లెన్స్ వేయవచ్చు, హెచ్ఎఫ్ఏ ద్వారా గ్లకోమా వ్యాధిగ్రస్తులు తమ కంటికి జరుగుతున్న నష్టాన్ని పరీక్షించగల పలు పరికరాలను చూసి సంతోషం, ఆశ్చర్యం వ్యక్తం చేశారు. లేటెస్ట్ ఆపరేషన్ థియేటర్లు, క్యాంపు వార్డ్, పేయింగ్ వార్డు, ఆసుపత్రిలోని పలు విభాగలను సందర్శించి పేద ప్రజలకు జరుగుతున్న సేవలను అభినందించారు. ఆసుపత్రి ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు 7,42,442 మంది రోగులను నేత్ర పరీక్షలు, చికిత్సలు చేయడంతో పాటు 8735 గ్రామీణ క్యాంపలు నిర్వహించడం, ఇప్పటి వరకు 1,61,681 కాటరాక్టు ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. ఇలాంటి పలు విషయాలను కలెక్టర్ తెలుసుకొని లయన్ కొండా



వేణుమూర్తి నాయకత్వంలోని ఆసుపత్రి మేనేజ్మెంట్‌ను మనస్ఫూర్తిగా అభినందించారు. ఆసుపత్రి శుభ్రతను, రోగులకు అందుబాటులో ఉన్న పలు సేవల గురించి తెలుసుకొని అభినందించారు. ప్రభుత్వం తరపున తగు సహాకారం అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ హోల్ల, డాక్టర్ టి.మురళీధర్‌రావు, బొమ్మ పవన్‌కుమార్, కోల అన్నారెడ్డి, ట్రాస్ట్ బోర్డు సభ్యులు, క్లబ్ అధ్యక్షులు లంబు సుధాకర్‌రెడ్డి, ఆర్‌సి పెద్ది విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ప్రపంచ చెస్ దినోత్సవ వేడుకలు

**- పోటీల నిర్వహణ, చెస్ క్రీడాకారులకు ఆత్మీయ సత్కారం**




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** చెస్ క్రీడా చాలా పురాతనమైందని, మేధా శక్తిని పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ప్రపంచ చెస్ దినోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ చెస్ కార్నివల్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా హుశారుగా ఈ క్రీడను గురువారం పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులకు వేడుకగా నిర్వహించి, పోటీలను నిర్వహించామని, విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు. మన దేశం విశ్వనాథ్ ఆనంద్, కోనేరు హంపి, ద్రోనవెల్లి హారిక, హరికృష్ణ, ప్రజ్ఞానంద చాలా ఖ్యాతి ఘడించారని, ప్రపంచ స్థాయిలో చాంపియన్‌లతో తలపడ్డారని, ఘన విజయాలను నమోదు చేసి సంచలనాలు సృష్టించారని తెలిపారు. అనంతరం మోసం అంజయ్య, కె.కనకయ్య, కె.అనూప్, ఎ.రాజేంద్రప్రసాద్, ఎ.కుమార్, జి.శ్రీనివాస్, ఎం.దేవయ్య, అశోక్, తదితరులను ఘనంగా సన్మానించారు. క్రీడారంగానికి విశిష్ట సేవలందిస్తున్న వారికి సమూహికంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ పుష్పగుచ్చాలను, జ్ఞాపికలను అందజేసి, భారతదేశ క్రీడారంగానికి గొప్ప ప్రతీకగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ, ఫసల్ బీమా యోజన అమలు కోసం బీజేపీ కిసాన్ మోర్చా ఆందోళన

**- కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రైతుల లక్ష రుణమాఫీ వడ్డీతో సహా చెల్లించాలని, పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా శాఖ అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్‌లోని కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టింది. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతుల విషయంలో కేసీఆర్ ప్రభుత్వానికి మోసపూర్తి మాటలు చెప్పటడం అలవాటుగా మారిందన్నారు. రుణమాఫీ చేయడానికి కేసీఆర్‌కి ఎన్నేళ్ల సమయం కావాలని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీపై, రైతులపై చిత్తశుద్ధి ఉంటే రూ.లక్ష వ్యవసాయ రుణమాఫీ హామీని వడ్డీతో సహా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో, అనుకొని పరిస్థితుల్లో రైతుల పంటకు నష్టం జరిగితే ఆయా రైతులను ఆదుకోవడానికి కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం ఫసల్ బీమా



యోజన పథకం తీసుకొచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా పంట నష్టపోయిన అనేకమంది రైతులను ఆదుకుందన్నారు. కానీ రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం బీజేపీ మోడీ ప్రభుత్వ పథకాన్ని రాష్ట్రంలో అమలు కాకుండా అడ్డుకుంటూ రైతు నోట్లో మట్టి కొడుతుందన్నారు. కేజీఆర్ ఫసల్ బీమాను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, వాసుదేవరెడ్డి, లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా ప్రబారి సంపత్‌రావు, గుర్రాల వెంకట్‌రెడ్డి, మాడ వెంకట్‌రెడ్డి, రంగు భాస్కరాచారి, సొల్లు అజయ్ వర్మ, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్, సమ్మిరెడ్డి, జానపట్ల స్వామి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరెళ్ల పీహెచ్‌సిని సందర్శించిన కేంద్ర బృందం సభ్యులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ అస్సురేన్స్ స్టాండర్ట్ (జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల కేంద్ర బృందం) వారు గురువారం సందర్శిచినట్లు వైద్యాధికారి జి.రేఖ తెలిపారు. బుధ, గురువారం నాడు రెండు రోజుల పాటు ఆసుపత్రిని సందర్శించి సిబ్బంది పనితీరు, మౌళిక వసతులు, ఇతర రికార్డులు పరిశీలించారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌళిక వసతులు పునరుద్దీకరింపబడ్డాయని, నవీనంగా క్షేత్ర సిబ్బంది కొరకు మీటింగ్ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంధం సభ్యులు డాక్టర్ పునీత్ణ, డాక్టర్ సీమ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.రజిత, డా.శ్రీరాములు, వైద్యాధికారి రేఖ, డిపివో ఉమ, సాగర్, జిల్లా స్థాయి అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ విద్యార్థుల విజయకేతనం

**- రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో అత్యధిక పథకాలు**



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** క్రీడాల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు రోజువారి చేసేటువంటి పనుల నుండి కలిగే ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని, సుఖవంతమైన జీవితాన్ని గడుపవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్‌లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వైశ్యా భవన్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ విద్యార్థుల చెస్ టోర్నమెంట్‌లో పాఠశాలకు చెందినటువంటి బి.శ్రీగౌరీప్రసన్న 10వ తరగతి ప్రథమస్థానం రూ.1,500 నగదు బహుమతి, ప్రశంసా పత్రం, మామిడి శరణ్య 10వ తరగతి ద్వితీయ స్థానం రూ.1000 నగదు బహుమతి, ప్రశంసా పత్రం, తాటిపల్లి విశాల్ 9వ తరగతి రూ.1000 నగదు బహుమతి, ప్రశంసా పత్రం, తదితరులు ఉత్తమ స్థానాలను కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ అఖండ విజయాలను నమోదు చేసిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత విద్యా సంస్థల అధినేతకు
# తల్లిదండ్రుల అపూర్వ స్వాగతం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త**



విద్యా విజ్ఞాన యాత్రలో భాగంగా లండన్ నగరంలోని కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం వారు నిర్వహించిన వివిధ వర్క్ షాపులు, కాన్ఫరెన్స్‌లలో వారం రోజులపాటు పాలుపంచుకుని గురువారం స్వదేశానికి తిరిగి వచ్చిన పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావుకు అపూర్వ స్వాగతం లభించింది. పారమిత విద్యాసంస్థలు, ఎక్స్ ప్లోరిక పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ రశ్మిత ప్రసాద్ లండన్ నగరంలో ఉన్న విశ్వ విఖ్యాత విశ్వవిద్యాలయమైన కేంబ్రిడ్జ్‌లో ఒక వారం పాటు విద్యా విజ్ఞాన యాత్రలో భాగంగా జూలై 3వ తేదీ నుండి జూలై 9వ తేదీ వరకు వివిధ వర్క్ షాపులు, కాన్ఫరెన్స్‌లలో పాలుపంచుకున్నారు. ఇందులో భాగంగా భారతదేశం నుండి వెళ్ళిన ప్రతినిధి బృందంలో పాఠశాలల ప్రమోటర్లు, ప్రఖ్యాత విద్యావేత్తలు, విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న పరిశోధకులు, హార్వర్డ్, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు ఈ విద్యా సంబంధిత వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పారమిత విద్యాసంస్థలకు బెస్ట్ స్కూల్ ఇన్ ఇన్నోవేషన్ అండ్ స్కిల్ డెవలప్మెంట్‌ను కేంబ్రిడ్జ్ యునివర్సిటీ లండన్, నిసా(నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయన్స్) వారు ఈ అవార్డును స్కిల్ ఎడ్యుకేషన్‌ను పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అందించినందుకు గాను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్ రశ్మిత ప్రసాద్‌లకు ఈ అవార్డును కేంబ్రిడ్జ్ యునివర్సిటీ ప్రొఫెసర్స్ డాక్టర్ గైడోజా, డాక్టర్ ఫెర్నాండజ్, నిసా ప్రెసిడెంట్ డాక్టర్ కుల్ భూషణ్‌శర్మ చేతుల మీదుగా అందుకుని గురువారం కరీంనగర్‌కు చేరుకున్నారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం ద్వారా అవార్డు అందుకొని కరీంనగర్ జిల్లా, భారత దేశం యొక్క పేరును దశ దిశల వ్యాపింప చేసినందుకు పారమిత పాఠశాలల అధినేతకు తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో కరీంనగర్ పట్టణంలోని విద్యావేత్తలు, మిత్రులు పారమిత పాఠశాలల పోషకులు, ఉమ్మడి కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గిన్నె లక్ష్మణ్, జూడో అసోసియేషన్ ఉపాధ్యక్షులు రమణ, పీఈటీఏ కార్యదర్శి యూనిష్ పాషా పెటా జిల్లా నాయకులు, శేఖర్, శ్రీనివాస్, ఈగల్ ట్రస్ట్ అధ్యక్షులు, అశోక్‌రావు, కార్యదర్శి మైసయ్య, గట్టు రాజయ్య, గద్దె సత్యనారాయణ, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శర్మిష్ట, రితేషన మహత, శ్రీకర్, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, ఎస్ఓడి తిరుపతిరావు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి నోట.. మూడు కొత్త మండలాల ఏర్పాటు పాట...

## - రైతు సదస్సులో.. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి.. నా పనితనం చూడండి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత 13 పాత జిల్లాలను పరిపాలన సౌలభ్యం కొరకు 33.జిల్లాలుగా రాష్ట్ర ప్రభు త్వం ఏర్పాటు చేసింది. వీటికి తోడు కొత్తగా రెవెన్యూ డివిజన్లు, మరిన్ని కొత్త మండలాలు అప్పుడు ఏర్పాటు చేసిన తరుణంలోనే హుజురాబాద్ నియోజక వర్గంలోని జమ్మికుంట మండలానికి 20కిలోమీటర్ల దూరంలో ఉన్న వావిలాలను కొత్త మండలంగా ఏర్పాటు చేస్తామని, ఆ ప్రాంత ప్రజల్లో ఆశలు రేకెత్తించారు. అయిన నేటి వరకు అది ఎలాంటి రూపం దాల్చకపోవడంతో ఆ ప్రాంత ప్రజల్లో నిరాశ అలాగే ఉండిపోయింది. గత ఐదు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల వద్ద రైతు సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగానే గురువారం జమ్మికుంట మండలంలోని వావిలాల రైతు వేదికలో అనేక ప్రాంతాల నుండి తరలివచ్చిన రైతాంగాన్ని, అధికారులను ఉద్దేశించి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ వావిలాల ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవిస్తున్నానని, ఒకే వ్యక్తికి ఏడుసార్లు అవకాశం ఇచ్చారని, రేపు రానున్న ఎన్నికల్లో ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి చూడండి, హుజురాబాద్ నియోజకవర్గంలోని వావిలాల, చల్లూర్, శనిగరం మేజర్ గ్రామ పంచాయితీలను మండలాలుగా ఏర్పాటు చేయించి ప్రభుత్వం పరంగా అన్ని మౌళిక సదుపాయాలు కలిగే విధంగా చూస్తానని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి నోట కొత్త మండలాల ఏర్పాటు పాట.. రావడంతో మూడు ప్రాంతాలలో సర్వత్ర హర్షధ్వనాలు వ్యక్తం అవుతున్నాయి.

హుజురాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా వెయ్యికోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం నుండి కేటాయింపులు జరిపించి హుజురాబాద్ నియోజకవర్గాన్ని సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాల మాదిరిగా తీర్చిదిద్దుతానని కౌశిక్‌రెడ్డి రైతు వేదిక సదస్సుల్లో ప్రత్యేకమైన హామీలు నాలుగు రోజులుగా రైతాంగానికి గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు రైతు సంక్షేమ పథకాలకు మూడు గంటల కరెంట్‌తో మొదలుపెట్టి, రైతాంగాన్ని అన్నింటికి దూరం చేయడానికి కుట్రలు పొందుతున్నారని, బిజెపి పార్టీల నేతలు మతం పేరిట ప్రజల మధ్య వైశామ్యాలు కల్పించే విధంగా మాట్లాడుతున్నారని, ఆ రెండు పార్టీల కలలు కలలుగానే మిగిలిపోతాయని కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బడుగు, బలహీన వర్గాల కోసం సన్న, చిన్నకారు రైతాంగం కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను అనేక రాష్ట్రాలలో ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నారని కౌశిక్‌రెడ్డి వివరించారు. రైతాంగానికి మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ నేతలకు, మూడు పంటలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండించుకుని తలెత్తుకుని గర్వంగా బతకాలని అంటున్న కెసిఆర్ ఆశయాలపై గ్రామాలలో చర్చ జరగాలని కౌశిక్‌రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేసారు.

### పివి జిల్లా ఏమైనట్లు.. మండలాల ఏర్పాటు కౌశిక్ రెడ్డితో అవుతుందా..?


అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జిల్లాలు ఏర్పాటుపై, జిల్లాల ఏర్పాటు కమిటీ ప్రణాళిక నిపుణులు అనేక ప్రాంతాలపై ఈ ప్రాంత క్షేత్రస్థాయి పరిధిపై చర్చోపచర్చలు జరిగినప్పుడు హుజురాబాద్ ప్రాంతంలోని రాజకీయ పార్టీల నేతలు, ఉద్యోగ సంఘాల జెఎసి నేతలు, బార్ ఆసోసియేషన్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి హుజురాబాద్‌ను దివంగత భారత ప్రధాని పివి నర్సింహరావు పేరున జిల్లా ఏర్పాటు చేయాలని రిలే నిరహరదీక్షలు పోరాటాలు చేస్తున్న తరుణంలో జిల్లా ఏర్పాటు కాకుండా... అడ్డుకున్న నేతలు ఎవరు..? ఆపిన రాజకీయ పార్టీలు ఏవి..? చివరి క్షణంలో తిరిగి ఉద్యమాన్ని నడిపండి అంటూ ఆదేశించిన ఆ నేత ఎవరు..? అన్న విషయాలపై హుజురాబాద్ ప్రాంతంలో ఇప్పటికి చర్చోపచర్చలు జరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో అక్కడి ప్రజలను అడగకుండా ఏర్పాటు చేసిన పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, హన్మకొండ జిల్లాల కన్న హుజురాబాద్ పాత తాలూకా ప్రాంతం స్వాతంత్ర్య పోరాటం నుండి మొన్నటి రాజకార్ల వరకు.. నిన్నటి తెలంగాణ ఉద్యమం వరకు హుజురాబాద్ ప్రాంత చారిత్రక నేపథ్యం రాజకీయ పార్టీలకు.. నేతలకు ఉందా..? అని ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏడున్నర సంవత్సరాల పాటు మంత్రివర్గంలో రెండోవస్థాయి నేతగా ఉన్న ప్రస్తుత బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఎందుకు హుజురాబాద్‌ను జిల్లా చేయలేకపోయారు...? 2021 ఆక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికలో అధికార ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు హుజురాబాద్ ప్రాంతాన్ని పివి జిల్లాగా చేస్తామని ఎందుకు హామీ ఇవ్వలేకపోయారు..? బిఆర్ఎస్ ప్రభుత్వ అధికారం, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మధ్యన ఎన్ని ఆవరోదాలు ఉన్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కంకణం కట్టుకున్న హుజురాబాద్ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించకుండా, ఈ ప్రాంత ప్రజలను ఇరు రాజకీయ పార్టీలు ఈ ప్రాంత ఓటర్లను అవమాన పరిచారని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. 13జిల్లాలను, 33జిల్లాలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అయినప్పుడు భారత మాజీ ప్రధాని పివి నర్సింహరావు పేరున హుజురాబాద్‌ను జిల్లాగా చేస్తే ఈ ప్రాంత ప్రజలు మిమ్మల్ని తలపై ఎత్తుకుని ఊరేగి ఉండేవారు. అలాంటిది మళ్లీ హుజురాబాద్ నియోజకవర్గంలో మండలాలు ఏర్పాటు చేస్తాం.. ప్రతిపాదనలు ప్రజలకు ఆశలు కల్పించడమా...? ప్రేరాశలు కల్పించడమా..? హుజురాబాద్ నియోజకవర్గం మీద బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను శాసనసభ్యునిగా ఏడుసార్లు గెలిపించినందుకు, బిజెపి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ రెండు పార్టీల వారు పివి నర్సింహరావు జిల్లాగా హుజురాబాద్‌ను ప్రకటించాలని ఈ నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

## - భూమిని స్వాధీనం చేసుకోవాలని తహశీల్ధార్ కు వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలో భూకబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.... జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 629 లో తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు నాయకులు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 629 లో అక్రమంగా ఒక్కొక్కరికి 10 గుంటల చొప్పున ఎకరం భూమిని అక్రమంగా కబ్జా చేశారని +ఆరోపించారు. వారు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వం ఇచ్చిన జీవో 58, 59 నిబంధనలకు విరుద్ధంగా అట్టి ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు లేకున్నా తమ పేర్ల మీద ఇంటి నెంబర్లను కేటాయించుకుని తహశీల్ధార్ కార్యాలయంలో పట్టాలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దీనిపై పూర్తి సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నామని తెలిపారు. ఒక నిరుపేద కుటుంబానికి కనీసం 60 గజాల ఖాళీ స్థలం కావాలన్న ఎన్నో నిబంధనలతో ఇబ్బందులు పెడుతున్న అధికారులు జమ్మికుంట మున్సిపాలిటీ పాలక వర్గంలోని కొందరు ప్రజాప్రతినిధులకు అధికారులు అండగా నిలుసున్నారని ఆరోపించారు. ఇదే కాకుండా కొత్తపల్లి, రామన్నపల్లి గ్రామాల శివారులో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431 లో కూడా పెద్ద ఎత్తున కొందరు ప్రజా ప్రతినిధులు అధికారుల అండదండలతో భూ కబ్జాలు చేశారని పేర్కొన్నారు. ఈ విషయం పై ఆర్‌డివో కి స్థానిక జమ్మికుంట మండల తహశీల్ధార్ వినతి పత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. భూ కబ్జాల పై సమగ్ర విచారణ జరపని యెడల జమ్మికుంట తహశీల్ధార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు 17 సోమవారం న జమ్మికుంట మున్సిపాలిటి కొలువు తీరిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన స్థలాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయులు, నిరుపేద కుటుంబాల సమక్షంలో పరిశీలన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చిన్నింటి నాగేంద్ర, పందిళ్ళ శంకర్, చిలువేరి రాజమౌళి, పోతుల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజీత్ రెడ్డి, చెంచల శ్రీనివాస్, గొట్టే ప్రభుదాస్, లోనికి అంజి, గుర్రపు మురళి, అకినపల్లి మహేందర్, బోనగిరి ప్రశాంత్, గుల్లి సమ్మయ్య, మహేష్, ప్రణయ్, పంజాల మొగిళి గౌడ్, అకినపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన ఉద్యోగులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



గోదావరి అర్బన్ బ్యాంక్ స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జమ్మికుంట గోదావరి అర్బన్ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో వివిధ సాంఘిక కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా ఇల్లందకుంట లోని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ అందజేసి జమ్మికుంట పరిధీలోని ఉన్న ముఖ్యమైన ప్రదేశాలలో మొక్కలు నాటారు. చిరు వ్యాపారులకు రైన్ కోట్లు, పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో డ్రాయింగ్ కాంపిటీషన్ ఏర్పాటు చేశారు. బ్రాంచ్ మేనేజన్ కొండ కుమారస్వామి మాట్లాడుతూ... మా యొక్క సంస్థ ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేయడం మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది సతీష్, సుజన్ కుమార్, సృందన, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మెడికల్ విద్యార్థికి ఆర్థిక సహాయం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పురపాలక సంఘం పరిధీలో కొత్తపల్లి 16వ వార్డు చెందిన నిరుపేద కుటుంబం ఆకునూరి రాజయ్య సంపూర్ణ దంపతుల రెండవ కుమారుడు ఆకునూరి సామెల్ ప్రస్తుతం ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం మహావీర్ మెడికల్ కాలేజ్ వికారబాద్ లో చదువుతున్నాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇబ్బందుల్లో ఉండడంతో చదువు కొనసాగించలేరని మహా ఆది సేవా సంస్థ సభ్యుల దృష్టికి రావడం జరిగిందని వారు తెలిపారు. మహా ఆది సేవా సంస్థ (మాస్) ఆధ్వర్యంలో ఆకునూర్ సామెల్ కు బుక్కులు హస్టల్ ఖర్చుల కోసం వారి ఇంటి వద్దకు వెళ్ళి మెడికల్ విద్యార్థి తల్లిదండ్రులకు 15వేలు ఆర్థిక సహాయం మాస్ సంస్థ సభ్యులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రభుత్వ ఉపాధ్యాయులు వేల్పుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజెపి పార్టీ కృషి

ఓదెల, ప్రభాత వార్త:



గామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజెపి పార్టీ కృషి చేస్తుందని గొట్టేముక్కల సురేష్ రెడ్డి తెలిపారు. ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ విత్ జీఎస్ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమం బ్రేక్ ఫాస్ట్ విత్ జిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఓదెల మండలం జీలకుంట గ్రామంలో గ్రామ ప్రజలతో కూర్చోని అల్పాహారం చేస్తూ వారి సమస్యలు, బాధలు అడిగి తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి బిజెపి పార్టీ కృషి చేస్తుందని,ప్రతిరోజు నియోజకవర్గ పరిధీలో రోజు ఒక్కొ గ్రామంలో గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సురేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చర్లపల్లి రాజు గౌడ్, వంగల రాజిరెడ్డి, వంగల భాస్కర్ రెడ్డి, గడ్డం శ్రీకాంత్, వంగల ఉభయ్ రెడ్డి, నల్ల మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీధర్, అగ్గి శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, మనోజ్, జైపాల్ రెడ్డి, రవి (హరిపురం), రమేష్(హరిపురం) తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ బంద్ సక్సెస్

**- సహకరించిన వ్యాపార, వాణిజ్య వర్గాలు**
**- లక్ష్మీనగర్ రోడ్లను వెంటనే ఆధునీకరించాలని డిమాండ్**
**- పోలీసుల సాక్షిగా శాంతియుతంగా జరిగిన బంద్**
**- నాయకత్వం వహించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.





గోదావరిఖని పట్టణం ప్రధాన వ్యాపార సంస్థల కేంద్రమైన లక్ష్మీనగర్, కల్యాణ్‌నగర్, శివాజీనగర్, ఓల్డ్ అశోక్ నగర్, ఎఫ్‌సిఐ రోడ్డు, ఎల్‌బినగర్ తదితర ప్రాంతాలలో బంద్ విజయవంతంగా జరిగింది. ఈ బంద్‌లో అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొన్నాయి. ప్రముఖ వ్యాపార సంస్థలు ఉండే ఈ ప్రాంతంలో రోడ్లు పూర్తిగా పాడైపోయిన పరిస్థితిలో వినియోగదారులు ప్రతి నిత్యం వ్యాపారస్తులను కూడా మందలిస్తున్నారు. ప్రతి రోజు వేలాది మంది వినియోగదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న మీరు, మీ నాయకులను ఎందుకు నిలదీయడం లేదని వ్యాపారస్తులను కొందరు వినియోగదారులు అంటున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, నగర మేయర్ లాంటి నాయకులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లాంటి ప్రజాప్రతినిధులు కూడా ఈ రోడ్లను నిర్లక్ష్యం చేయడాన్ని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వార్డు కార్పొరేటర్లు, సామాన్య ప్రజలు కూడా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఈ బంద్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ నాయకత్వం వహించగా, మున్సిపల్ కాంగ్రెస్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐతోపాటు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ గడిచిన సంవత్సరాల కాలంగా లక్ష్మీనగర్ రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని, వీటిని సుందరంగా తీర్చిదిద్దాలని ఎన్నో సార్లు విన్నవించినా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కౌన్సెల్‌లో ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పాలక పక్షానికి ఎలాంటి శ్రద్ధ లేకపోవడంపై పెచ్చు కమీషనల్ల కోసం ఎమ్మెల్యే, మేయర్లు తాత్సారం చేస్తూ వచ్చారని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ లక్ష్మీనగర్ వ్యాపారస్తుల సహకారంతో ధర్నా కార్యక్రమం నిర్వహించి బంద్‌కు పిలుపునివ్వగానే పాలక పక్షం దిద్దుబాటు చర్యలు మొదలు పెట్టి రోడ్లు వస్తున్నట్లు ప్రకటించి కొబ్బరికాయలు కొట్టి పని ప్రారంభిస్తున్నట్లు నమ్మబలికి బంద్‌కు సహకరించవద్దని వ్యాపారులను స్వయంగా ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్లు తప్పుదోవ పట్టించినా వ్యాపారులు లెక్క చేయకుండా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న బంద్‌కు సంపూర్ణ మద్ధతు తెలిపిన వ్యాపారులకు ధన్యవాదాలు తెలిపారు. రామగుండం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, గాదం నందు, పెద్దెల్లి ప్రకాష్, నగునూరి రాజు, బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు యుగేంధర్, రామగుండం పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, అంతర్గాం వర్కింగ్ ప్రెసిడెంగ్ సింగం కిరణ్ గౌడ్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు నజీమోద్దిన్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి దూళికట్ట సతీష్, చుక్కల శ్రీనివాస్, తిప్పారపు శ్రీను, గడ్డం శేఖర్, మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, దాసరి విజయ్, ఉదయ్ రాజ్ తదితరులున్నారు. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ పార్టీ బంద్ కార్యక్రమం మొదలైనప్పటి నుంచి ర్యాలీ, బంద్ కార్యక్రమం ముగిసే వరకు వన్‌టౌన్ అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు కార్యక్రమాన్ని పరిశీలించచడం గమనార్హం. అయితే బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు తెలిపారు.

# రిజర్వేషన్లు రాజ్యాంగ ప్రకారం అనుభవించాలి

**- దళిత సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం గురువారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు అడ్వకేట్, ఎస్‌సిఆర్‌పిఎస్ స్టేట్ ప్రెసిడెంట్ మారేడు మోహన్ పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్, ఇతర రాజ్యాంగ సభ్యులు అందరూ కలిసి హిందూ ఎస్సీలకు రిజర్వేషన్స్ ఇవ్వాలని నిర్ణయించారు. కానీ దొంగచాటున క్రైస్తవ మతం స్వీకరించిన వారు హిందూ ఎస్సీల రిజర్వేషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేయడం సమంజసమేనా అని ఈ సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్నాథ్, రిటైర్డు ఎంఇఎఫ్ నేషనల్ సెక్రటరీ, బాబు జగ్జీవన్ రావు భవన నిర్మాణ వైస్ ప్రెసిడెంట్ జి.రాజన్న, ఎస్‌సిఆర్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి లక్ష్మణ్, ఎస్‌సిఆర్‌పిఎస్ గౌరవ సలహాదారుడు, గాయకుడు కోడూరి పోచన్న, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దావు సంతోష్



కుమార్, సిటీ వైస్ ప్రెసిడెంట్ కొంపల్లి అరవింద్ కుమార్, వివిధ దళిత సంఘాల నాయకులు సంతోష్, గొర్రె రాజయ్య, పిట్టల వెంకటి, నగేష్, అయిలయ్య, తూర్పటి సమ్మయ్య, దుర్గ, రాజేశం తదితరులున్నారు.

# బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల అరెస్ట్

**- బాట సింగారం వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు**
**- పోలీసులపై గుజ్జుల ఆగ్రహం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బాట సింగారంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత గుజ్జుల రామక్రిష్ణా రెడ్డిని ఓఆర్ఆర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఇవాళ ఉదయం బాట సింగారం బయలుదేరిన బిజెపి గుజ్జుల రామక్రిష్ణా రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు వెళ్లేందుకు అనుమతి లేదని, గుజ్జుల కారుకు డిసిఎం వాహనం అడ్డం పెట్టి ఆపివేశారు. దీంతో రోడ్డుపైనే పోలీసులపై గుజ్జుల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దౌర్జన్య పాలన నడుస్తోందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా పోలీసులు ఇంత దౌర్జన్యంగా వ్యవహరించడం లేదని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పరిశీలించేందుకు వెళ్తుండగా, అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్ది చెప్పేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయినా అక్కడి నుంచి వెళ్లేందుకు గుజ్జుల ససేమిరా అనడంతో పోలీసులు బలవంతంగా అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. పోలీసులకు, గుజ్జులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తనకు ఎక్కడికైనా వెళ్లే హక్కుందని,



కల్వకుంట్ల కుటుంబ పాలన, రజాకార్ల పాలన కంటే అధ్వాన్నంగా ఉందని మండిపడ్డారు.




## రైతులను ఆదుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



రైతులను ఆదుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని చిన్న కల్వల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతన్న మేలుకో కార్యక్రమానికి దాసరి హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందారని, రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ సిఎం కెసిఆర్ అందిస్తున్నారని అన్నారు. రైతు బంధు, రైతులకు పని ముట్లు, సబ్సిడీలో ఎరువులు సైతం లభిస్తున్నాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులు ఎంతో ఆర్థికంగా అభివృద్ధి చెందారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులకు ఒరిగిందేమి లేదని, కరెంట్ కూడా ఇవ్వని పరిస్థితి అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఎంపిపి బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, సర్పంచ్ రమేష్, బిఆర్ఎస్ నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కన్సీజన్ పాసులను తిరిగి ప్రారంభించిన రైల్వే బోర్డు

గోదావరిఖని, ప్రభాతవార్త.



జర్నలిస్టులతోపాటు వికలాంగులు, విద్యా ర్థులకు, సీనియర్ సిటిజన్లకు రైలు ప్రయాణంలో రాయితీ కలి ్పంచిన రైల్వే డిపార్ట్‌మెంట్ కరోనా సమయంలో ఆదాయం తక్కువగా ఉందని నిలివేయడం జరిగిందని, జర్నలిస్టు సంఘాలతోపాటు రైల్వే బోర్డు సమావేశాల్లో సభ్యుల విజ్ఞప్తుల మేరకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ జులై 4న న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో సబ్సిడీ పాసులను తిరిగి పునరుద్ధరిస్తూ ఆర్డర్ జారీ చేసిందని డిఆర్‌యుసిసి మెంబర్, బిజెపి సీనియర్ నాయకులు క్యాతం వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## కార్మికుల సమస్యలపై డివైఎల్‌సిని కలిసిన ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్‌ను కలిసినట్లు ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్ నాయకులు అంబటి నరేష్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని కేంద్ర కార్మిక శాఖ అధికారి డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్‌ను వారి కార్యాలయంలో ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్ నాయకులు అంబటి నరేష్ కలిసి ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికుల సమస్యలను కూలంకషంగా వివరించారు. ఆర్ఎఫ్సఇఎల్ యాజమాన్యం కార్మికుల సమస్యల పట్ల దాటవేత ధోరణి అవలంబిస్తున్నదని, కార్మికుల జీత భత్యాలు, అలవెన్సులు, ఇంసెంట్‌లు, పని వేళలు, పని ప్రదేశంలో పనో ఒత్తిడి, కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ సెక్షన్, హౌస్ కీపింగ్, లోడర్స్, ఆపరేటర్స్, బ్యాగర్స్, స్ట్రిచ్చర్ ఇతర కార్మికులందరికీ మెరుగైన వేతనాలు, అలవెన్సలు, ఇన్‌సెంటివ్‌లు, రెక్ ఇన్‌సెంటీవ్‌లు ఇప్పించాలని సుదీర్ఘంగా కార్మిక శాఖ అధికారికి కార్మిక సమస్యలను వివరించిన అనంతరం సానుకూలంగా స్పందించి వారి సిబ్బందికి కార్మికుల ముఖ్యమైన సమస్యలు పరిష్కరించాలని ఆదేవాలు జారీ చేశారని తెలిపారు. సత్వరమే స్పందించిన కార్మిక శాఖ అధికారికి యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాకేష్, బొడ్డుపల్లి రాజు, సార్ల ఉదయ్, కిరణ్ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

రామడుగు ప్రభాతవార్త:



వర్షాల మూలంగా ప్రతి ఒక్కరికి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్‌రాంరెడ్డి కోరారు. గురువారం గుండి గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్‌రాంరెడ్డి సందర్శించి ఆస్పత్రిలో ఉన్న సమస్యలను వైద్యులను అడిగి తెల్సుకున్నారు. అనంతరం సర్పంచ్ కర్ర సత్యప్రసన్న మాట్లాడుతూ చుట్టూ ప్రక్కల గ్రామాల వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎక్కువగా వినియోగించుకోవాలని ప్రభుత్వం గర్భిణి స్త్రీలకు ప్రసూతి అయిన తర్వాత కెసిఆర్ కిట్టుతో పాటు 12000 రూపాయల నగదు పథకం ప్రవేశపెట్టారని ప్రస్తుతం సంవత్సర కాలంగా లబ్ధిదారులకు కెసిఆర్ కిట్టు అందడం లేదని తెలిపారు. అనంతరం వైద్య సిబ్బంది చేత సర్పంచ్ ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు.

## కార్మిక నేతకు ఘన నివాళులు

గంగాధర ప్రభాతవార్త:



మండల పరిధిలోని గర్షకుర్తి గ్రామానికి చెందిన కార్మిక నేత పద్మ శాలి సేవా సంఘం మాజీ అధ్యక్షులు చిప్ప లక్ష్మీరాజం మరణించడంతో మృతుని బౌతిక ఖయానికి మండల పద్మ శాలి సేవా సంఘం పక్షాన గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. పద్మశాలి మండలశాఖ అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి చిందం రాజమౌళి, లక్ష్మీరాజం, బౌతిక కాయంపై పుష్పగుచ్ఛం వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి సేవా సంఘానికి పద్మశాలి సమాజానికి కార్మికులకు అనేక సంవత్సరాలు ఎనలేని సేవ చేసి అకాలమరణం చెందడం కార్మికులకు పద్మశాలి సమాజానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తెలంగాణ రైతాంగం దేశానికే ఆదర్శం

### -బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ రైతాంగం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు, టిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మూడు గంటల విద్యుత్ సరఫరా చాలన్న కాంగ్రెస్ తీరును నిరసిస్తూ మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలోని రైతు వేదికలో రైతుబంధు సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సమావేశానికి డా.సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను నట్టేట ముంచిన పార్టీ అని రైతు సంక్షేమం గురించి ఏరోజు కాంగ్రెస్ ఆలోచించలేదని కా ంగ్రెస్ పాలనలో రైతు ఏ రోజు సంతోషంగా ఉన్న రోజు లేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ రైతు పార్టీ అని సిఎం కెసిఆర్ రైతు సంక్షేమం లక్ష్యంగా ఆలోచించి ఉచిత విద్యుత్ సరఫరాతో పాటు రైతు సంక్షేమ పథకాలైన రైతు బంధు పథకం, రైతు భీమా పథకం ప్రవేశపెట్టి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రైతులు, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, వైస్ఎంపిపి గౌరు నాగేష్, సింగిల్ విండో చైర్మెన్ తక్కల నరేష్‌రెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, రైతు నాయకులు కొమ్ముల జీవన్, గ్రామస్థులు,సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, తదితరులు పాల్గొన్నారు.

## సాత్విక ఆహారాన్ని అందించిన పిరమిడ్ స్పిరుచ్వెల్ సొసైటి

చొప్పదండి ప్రభాతవార్త:



పిరమిడ్ స్పిరుచ్వెల్ సొసైటి మువెంట్ వ్యవస్థపకులు బ్రహ్మర్షి పత్రిజి పితామహులు బులోకోద్ధరణ అద్యాత్మిక ఆత్మ ప్రయాణాన్ని ముగించుకుని లోకాల సందర్శనార్థం ప్రయాణం ప్రారంభించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో పిరమిడ్ స్పిరుచ్వెల్ సొసైటి పట్టణంలోని పలువురికి సాత్విక ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ గుంటి తిరుపతి, పైడ మహేష్, రమణ, తిరుపతి, వంశీదర్, రాజేశ్వర్, మహేందర్, ప్రవీణ్, శంకర్, పిరమిడ్‌మాస్టర్లు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితులను పరిశీలించేందుకు రంగారెడ్డి జిల్లా బాటసింగారం బయలుదేరిన కేంద్రం మంత్రి,బిజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అరెస్టు చేయడం చాలా దుర్మార్గపు చర్య అని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బిజెపిమండలం అధ్యక్షులు గడ్డం అరుణ్ అన్నారు.పేద ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని ఏండ్లుగడుస్తున్నా ఇవ్వకపోవడంతో గురువారం వాటిని పరిశీలించేందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తో పాటుగా బీజేపి జాతీయ,రాష్ట్ర స్థాయి నాయకులను అప్రజాస్వామికంగా అరెస్టు చేయడంతో మండలంలోని కొత్తపల్లి రాజీవ్ రహదారిపై రాష్ట్రప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి,బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అరెస్టు చేసినంత మాత్రాన పేద ప్రజల కోసం పోరాటాలు ఆపేదిలేదని కార్యకర్తలు అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం అరుణ్,సతీష్,అరవింద్,సంపత్,శివ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మోసం చేసిన వ్యక్తి కేసీఆర్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రెడ్డిగాని రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్,జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్ హాజరై మాట్లాడుతూ యువకులకు నిరుద్యోగ భృతి,రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామని ,దళిత బంధు ఇస్తామని మరోసారి మోసం చేశారన్నారు.అసలు నియోజక వర్గంలో ఎన్ని దళిత కుటుంబాలు తెలుసా అని ప్రశ్నించారు.9ఏళ్లలో దళితులకు ఇచ్చిన హామీలు ఏమైనయ్.దళిత ముఖ్యమంత్రి మాటమోగానీ ,ప్రతిచోటా దళితులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.,నియోజక వర్గం వ్యాప్తంగా కేవలం 100 యూనిట్లు,కేవలం చిన్న గ్రామాల్లో మాత్రమే పంపిణీ చేశారని ఆరోపించారు.మూడెకరాల భూమి ఇవ్వకపోగా,గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను గుంజుకుంటున్నారని మండి పడ్డారు.రసమయి దగ్గర బానిస పనులు మానేసి,ప్రజాక్షేత్రంలో పోరాటం చేయాలని ,ఎమ్మెల్యేగా మారి దాదాపు 1500 కోట్ల ఆస్తులను కూడగట్టాడని ఆరోపించారు.రానున్న రోజుల్లో రసమయిని గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్,మండల ప్రధాన కార్యాదర్శి సముద్రాల లక్ష్మణ్, ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యాదర్శి ఉప్పులేటి రాజు,మండల సీనియర్ నాయకుడు గూడ కమలాకర్,నాయకులు అల్వాల కుమార్,అనిల్,అజయ్,తిమ్మాపూర్ గ్రామశాఖ నగునూరి శీను,అలవాల అంజి,బుచ్చాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మతల్లి ఆలయానికి టిఆర్ఎస్ జిల్లా నాయకులు విశ్రాంత ఆర్‌డిఒ బైరం పద్మయ్య విరాళాన్ని అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులకు పదివేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యాక్షులు సీపెల్లి గంగయ్య, ఆర్నకొండఅంబేద్కర్ సంఘం అద్యక్షులు చాతర్ల కిషన్, వార్డు సభ్యులు మొదుంపల్లి అంజయ్య, నాయకులు చాతర్ల రవి, చాతర్ల శ్రీనివాస్, బాసం కనుకయ్య, బాసం శంకరయ్య, దీకొండ లక్ష్మణ్, రాజం మల్లయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు, తాపి మేస్త్రీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ అవగాహన సదస్సు

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ఎన్నికల అధి కారి, జిల్లా ఎన్ని కల అధి కారి, కలెక్టర్ ఆదేశాల మేరకు చొప్ప దండి మండల కేంద్రంలోని త హసీల్దార్ కా ర్యా లయంలో ఓటరు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం నేటి నుండి నిరంతరం ప్రభుత్వ పనిదినాలలో అందుబాటులో ఉంటుందని మండల తహసీల్దార్ అంబటి రజిత తెలిపారు. ఓటర్లు ఎలాంటి సందేహాలు ఉన్న తమ కార్యాలయానికి వచ్చి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలోమున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్, మండల నయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల నయాబ్ తహసీల్దార్ కళావతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అరుణ్‌కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు

చొప్పదండి ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర అద్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇస్తానని నాలుగు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వ పనితనానికి నిదర్శనమని అన్నారు. బిజెపి రాష్ట్ర అద్యక్షులు కిషన్ రెడ్డి డబుల్ బెడ్‌రూమ్‌లను పరిశీలిస్తామని తరలివెళ్తున్న సమయంలో అక్రమంగా అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్‌లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలనేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు



వేములవాడ, ప్రభాతవార్త : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. గురువారం కార్యాలయంలో కమిషనర్ అన్వేష్‌తో కలిసి వర్షాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిథిలావస్తలో ఉన్న ఇంటిలో ఎవరూ నివసించరాదని, లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఇనుప కరెంటు స్థంభాలకు దూరంగా ఉండాలని మెరుపులు ఉరుములు వచ్చే క్రమంలో ప్రమాదం జరిగే ముప్పు ఉన్నందున రైతులు చెట్ల వద్ద ఉండవద్దని తెలిపారు. వార్డుల్లో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే కౌన్సిలర్ దృష్టికి గానీ అధికారుల దృష్టికి గానీ తీసుకువస్తే సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తామని అన్నారు. మున్సిపల్ సిబ్బంది కూడా అప్రమత ంగా ఉన్నారని వార్డుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ పరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సానిటేషన్ ఇన్స్పెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఈవిఎం అవగాహన...

–సంచార రథాన్ని ప్రారంభించిన ఆర్డీవో



సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త : ఈవిఎం వివిపిఎటి సంచార వాహనాన్ని గురువారం రోజున సిరిసిల్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆర్డీవో శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎంల వివి పాట్‌పై ఓటర్లకు అవగాహన కలిగించడం కోసం వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వాహనం నేటి నుండి సెప్టెంబర్ 17 వరకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ బ్యాలెట్ గుర్తుల గురించి అభ్యర్థులకు ఓటువేసే విధానం, ప్రింటింగ్ విధానంపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పిస్తారని, ప్రతి వాహనానికి ఇద్దరు ఇంచార్జిలు ఉంటారని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారు ఈవిఎంలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల తహసీల్దార్ కలికోట విజయ్‌కుమార్, బిఏవో మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

## గోడ కూలి 20 మేకల మృతి



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేటలో మేకల దొడ్డి పక్కన ఉన్న గోడకూలి బుచ్చన్నగారి ఎల్లయ్యకు చెందిన 20 మేకలు అక్కడికక్కడే మృతిచెందాయి. ఈ ఘటనతో సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లి రోడ్డునపడే పరిస్థితి వచ్చిందని మేకల కాపరి ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ బోరున విలపించసాగాడు. ఈ నిరుపేద మేకల కాపరి కుటుంబాన్ని స్థానిక మంత్రి కేటీఆర్, ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ నీరటి లక్ష్మి, వైస్ ఎంపిపి జంగిటి అంజయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్‌తో పాటు గ్రామస్తులు కోరారు.

## దసరా నాయక్ తండాలో తీజ్ వేడుకలు



రుద్రంగి, ప్రభాతవార్త : రుద్రంగి మండల కేంద్రంలోని దసరా నాయక్ తండాలో తీజ్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ తీజ్ వేడుకలు నిర్వహించుకుంటామన్నారు. వివాహం కాని గిరిజన యువతులు తొమ్మిది రోజులు మేరమ్మ దేవతకు పూజలు చేసి మొదటి రోజు గోదుమ ధాన్యాలను పాత్రలో ఉంచి తొమ్మిదవ రోజున దానిని చెరువులో నిగ్నం చేయడం వల్ల యువతులకు పెళ్లి తర్వాత అంతా శుభం జరగాలని కోరుతూ మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజన తండాలో పూర్వం నుండి ఈ ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామ దేవతలకు పశువులకు పూజలు చేయడం జరుగుతుందన్నారు. భక్తులు మేరమ్మ దేవతను దర్శించుకొని మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని పూజారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, లౌడియా దేవనాయక్, గుగులోతు సంతోష్, లౌడియ సత్యం, లౌడియ శ్రీను, బూకనయ దేవ, దరావత్ దేవ, లౌడియా లింగం, రాజు నాయక్, సామ మోహన్‌రెడినడ, చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ కాశీ వేములవాడలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఉన్నారా..?

వేములవాడటౌన్, ప్రభాతవార్త : అసలు దక్షిణ కాశీ వేములవాడలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఉన్నారా అని వేములవాడ మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు తోట లహరి ప్రశ్నించారు. నిన్నటి రోజున వేములవాడ పట్టణంలో కుక్కల దాడిలో ఇరవై మందికి పైగా గాయాలపాలు కావడం చాలా బాధాకరమన్నారు. ఇంతజరుగుతున్నా పాలకవర్గం అధికారులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. గత కొన్ని రోజుల క్రితమే పేపర్ స్టేట్‌మెంట్‌తో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. సరైన సమయంలో దృష్టిసారించి ఉంటే నిన్నటిరోజు ప్రమాదం జరిగేది కాదు అన్నారు. ఇప్పటికైనా వీధి కుక్కలను పట్టుకొని అడవి ప్రాంతంలో వదిలేసి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.

## సెస్ ఏఈగా మహేష్

**చందుర్తి, ప్రభాతవార్త** : చందుర్తి సెస్ ఏఈగా మహేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ సెస్ ఏఈగా పనిచేసిన రాకేష రెడ్డి ఇల్లంతకుంట మండలానికి బదిలీ కాగా ఆయన స్థానంలో ముస్తాబాద్ మండలంలో ఏఈగా పనిచేస్తున్న మహేష్‌ను చందుర్తికి బదిలీ చేయగా గురువారం బాధ్యతలు చేపట్టారు.

## అక్రమ అరెస్టులతో బిజెపి పోరుబాటను ఆపలేరు



తంగళపల్లి, ప్రభాతవార్త : బాటాసింగారంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించేందుకు వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సురువు వెంకట్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలదళ శ్రేణులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం దారుణమని ఆరోపించారు. తాము టెర్రరిస్టులమా లేకుంటే దేశద్రోహులమా... ప్రభుత్వ ఆస్తులను ఏమైనా ధ్వంసం చేశామా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ సర్కార్ అభద్రతాభావంతోనే అక్రమ అరెస్టులకు దిగుతుందని మండిపడ్డారు. దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.

## రాజన్నను దర్శించుకున్న బిత్తిరి సత్తి



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బిత్తిరి సత్తిగా ఫేమస్ అయిన రవి గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

## అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలపై శిక్షణ

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలపై శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిఎల్వోలు మరియు బిఎల్‌వో సూపర్‌వైజర్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి


చందుర్తి, ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి ఎస్సీ సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి అన్నారు. గురువారం సంక్షేమ గృహంలో 41 మంది విద్యార్థులకు నోట్ బుక్కులు, కార్పెట్స్, బెడ్ షీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్రస్వామి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహంలోని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిఎల్‌వోలకు శిక్షణ తరగతులు

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్‌వోలకు గురువారం శిక్షణ తరగతులను నిర్వహించారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ లిస్టు రూపకల్పన, నూతన ఓటర్ల నమోదు, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, ఫామ్ 6ఏ, 6బి, ఫామ్ 8, బిఎల్‌వో యాప్‌పైన శిక్షణ ఇచ్చారు. శిక్షకులు రాజాగౌడ్, అంజయ్య, శ్రీనివాసరెడ్డి శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పవన్ కుమార్, తహసీల్దార్ మహ్మద్ మజీద్, ఉప తహసీల్దార్ లీలారాణి, రెవెన్యూ ఇనె స్పెక్టర్ రవి, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– ఎంపీపీ పడగల మానస



తంగళపల్లి, ప్రభాతవార్త : గత మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తంగళపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి పడగల మానస పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట పొలాలకు వెళ్లేటప్పుడు కరెంటు పట్ల జాగ్రత్తలు వహించాలని, అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని పేర్కొన్నారు. ఏదైనా విపత్తు సంభవిస్తే స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని తెలిపారు. ఆమె వెంట వైస్ ఎంపిపి జంగిటి అంజయ్య తదితరులు ఉన్నారు.

## గండి లచ్చపేటలో బిఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశం

– సమావేశానికి హాజరైన ఇంచార్జిలు మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురుమ రాజయ్య



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామంలో బిఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బల్లెపు శ్రీను ఆధ్వర్యంలో ఇంచార్జిలు బిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురుమ రాజయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జంగిటి అంజయ్య, సర్పంచ్ నీరటి లక్ష్మి, ఉపసర్పంచ్ బల్లెపు స్వామి, ప్యాక్స డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఐలయ్య, యూత్ అధ్యక్షులు బల్లెపు ప్రశాంత్, బల్లెపు దేవయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలపైన ప్రత్యేక దృష్టి సారించాలి

**పరివాహక ప్రాంతాలు చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

మంథని - ప్రభాతవార్త

భారీవర్షాల నేపథ్యంలో మంథని ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నది పరివాహక ప్రాంతాల్లో అదేవిధంగా చెరువుల వద్ద ఎప్పటికప్పుడు నీటినిల్వలను పరశీలిస్తు ప్రజలను అ ప్రమత్తం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం మంథని పట్టణంలో ఆయన గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలతో వరదల్లో చిక్కుక్కున్న ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం వరదల్లో తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల వారు రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురియనుండటంతో అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా గోదావరినది ప్రవాహం పెరుగనున్న నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని తీర ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షాల నేపథ్యంలో మంథని పట్టణంలో ముందస్తుగా పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలను తరలించేలా పూర్తిగా సన్నందంతో ఉండాలన్నారు. మున్సిపల్ అధికారులు పట్టణం పరిధిలోని పురాతన ఇండ్లు, శిథిలాల భవనాలు గోడలు కూలే పరిస్తితిలో ఉన్నట్లయితే



వాటిని గుర్తించి వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మంథని ప్రాంతంలోని లోతట్టు వంతెనలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నట్లయితే దారులు మూసి వేసి బారికేడ్లు, సైన్‌బోర్డులు ఏరా ప్లట్లు చేయాలన్నారు. పట్టణంలోని విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అదికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. విదు య్త్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఏలాంటి ప్రాణనష్టం, ఆస్థి నష్టం వాటిల్లకుండా అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ శారద, తాహసీల్దార్ గిరితో పాటు పలువురు అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మంథని వార్త

## మూడు పంటలు పండించడమే రైతాంగ ధ్యేయం

**- ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి**

ఓదెల, ప్రభాత వార్త:



మూడు పంటలు పండించడమే రైతాంగ ధ్యేయం అని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి అన్నారు. ఓదెల మండలంలోని గుండ్లపల్లి రైతు వేదికలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో నిర్వహించిన రైతన్న మేలుకో సమావేశంలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు మూడు పంటలు పండించే విధంగా ప్రాజెక్టుల రూపకల్పన చేసి నిరంతరం నీరుతో పాటు 24 గంటలు విద్యుత్ ను అందించాలనే సంకల్పంతో సిఎం కృషి చేస్తుంటే అధికారంలోకి రాకముందే రైతన్నలపై ఉన్న కపట ప్రేమను కాంగ్రెస్ పార్టీ నాయకులు బయటపెట్టారని అన్నారు. రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే సరిపోతుందని అని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అని వారన్నారు. రైతులను కాల్చుకు తిన్న రాబందులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని కాంగ్రెస్ పాలనలో పవర్ హాలిడేలు, క్రాఫ్ట్ హాలిడేలు ఉండేవని, దేశానికి అన్నం పెట్టే రైతన్నకు మూడు గంటలు విద్యుత్ ను ఇస్తే సరిపోతుందని అనడం వారి జీవితాలతో చెలగాటం ఆడడం కాంగ్రెస్ పార్టీ నైజం అని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో తరిమి కొట్టాలని పేర్కొన్నారు. రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అధినేత రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయటపడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయంలో రైతులు మిత్తిలు కట్టలేక పోయారని, రైతులు ఎదుర్కొన్న కరెంటు కష్టాలను అంత తొందరగా ఎలా మర్చిపోతారని గుర్తు చేశారు. 3 పంటలు పండించాలని తెలంగాణ రాష్ట్రం సంకల్పం చేస్తుంటే మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ పేర్కొనడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయంలో రాత్రి సమయంలో కరెంటు పెట్టడానికి వచ్చిన రైతులు కరెంటు షాక్ తో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. సిఎం కేసీఆర్ రైతులు పండించిన పంటలను కళ్ళాల వద్ద కొనుగోలు చేస్తుందని, జమ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి జిల్లా అధ్యక్షులు కాసర్ల అనంత రెడ్డి, ఎంపిపి కునారపు రేణుకా దేవి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు యాదవ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, సర్పంచ్ పులుగు తిరుపతి రెడ్డి, జిల్లా రైతు సమితి డైరెక్టర్ కందుల సదాశివ, యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్, పార్టీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సతీష్, అనుబంధ సంఘాల అధ్యక్షులు బుద్దె పోచెట్టి, పోతర్ల శ్రీనివాస్, సర్పంచులు భాగ్యలక్ష్మి కొమురయ్య, ఎంపిటిసి పద్మావతి ఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ వేల్పుల శ్రీనివాస్, ఏఎమ్‌సి డైరెక్టర్ ముద్దమల్ల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల స్వామి గౌడ్, కొట్టే మహేందర్, శేఖర్, రైతు సమితి కో ఆర్డినేటర్‌లు, రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్ రూంలను వెంటనే పూర్తి చేసి అర్హులైన వారికి అందించాలి

## - బిజెపి పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిదిలోని కూచ్‌రాజ్‌పల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబల్‌బెడ్‌రూం ఇండ్లను ప్రభుత్వం తక్షణమే పూర్తిచేసి అర్హులైన వారికి అందించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి డిమాండ్‌చేశారు. గురువారం బిజెపి నాయకుల తో కలసి ఆయన కూచ్‌రాజ్‌పల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబల్‌బెడ్‌రూం ఇండ్లను వారు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ అసంపూర్తిగా 100 డబల్‌బెడ్‌రూం ఇండ్లు ఉన్నాయని వీటిని కంట్రాక్టర్ బిల్లులు రావటం లేదని వదిలేశాడని ఆయన పేర్కొన్నారు. సర్వేనంబర్ 165/2 లో 2ఎకరాల విస్తీర్ణంలో అసంపూర్తిగా నిర్మించిన ఈ ఇండ్లను 2018లో ప్రారంబించినా ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. డబుల్‌బెడ్ రూంలకు కేటాయించిన నిధులను ఇతర పనులకు ప్రభుత్వం మళ్లించిందని ఆయన ఆరోపించారు. ఇదే సర్వేనంబర్‌లో ఉన్న మరో 2ఎకరాల స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ఎస్సీలకు ఇందిరమ్మఇండ్ల నిర్మాణం కోసం కేటాయించిందని తిరిగి ఆ స్థలాన్ని వారికే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజలను తప్పుద్రోవ పట్టించే కార్యక్రమాలు చేపట్టుతుందని



వెంటనే కూచ్‌రాజ్‌పల్లి వద్ద డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించాలని అదేవిధంగా మిగిలిన స్థలంలో గ తంలో పట్టాలు ఇచ్చిన వారికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో కనీ వ్నర్ నాంపల్లి రమేశ్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేంద్, బిజెపి నాయకులు కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, బూడిద రాజు, బుర్ర రాజుగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవోలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.నరసింహ మూర్తిని టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నూతన ఆర్డీవో నరసింహామూర్తి మాట్లాడుతూ ఉద్యోగులందరి సహకారంతో జగిత్యాల డివిజన్‌ను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు సాహెద్‌బాబు, రవిచంద్ర,రాజేశం,మధుకర్,మమత,అర్చన,తిరుమలారావు,అరుణ్,వినయ్ సాగర్,శృతి చరణ్ పాల్గొన్నారు.

## ప్రచార రథాలను ప్రారంభించిన కలెక్టర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఈవియం యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రచార రథాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష.పాల్గొన్న అదనపు కలెక్టర్‌లు బిఎస్ లత,కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున,డిపిఆర్‌వోఎన్ భీమ్‌కుమార్,ఏపిడి నరేష్,కలెక్టరేట్ సిబ్బంది.

కె.నరసింహమూర్తి గురువారం రోజున విధులలో చేరుకున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ రెవిన్యూలను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేలను ఆయన అందించారు. గతంలో ఆయన నారాయణఖేడ్ ఆర్డీవోగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై జగిత్యాల ఆర్డీవోగా బాధ్యతలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అదికారి నాగార్జున,వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

## సైదాపూర్ లో బిజెపి ఆధ్వర్యంలో నిరసన

**సైదాపూర్, ప్రభాత వార్త:**

కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి హౌస్ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సైదాపూర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి బాటసింగారంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సందర్శన కోసం వెళ్ళకుండా రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జంపాల సంతోష్, మండల ఉపాధ్యక్షులు మునిగంటి సంతోష్, ఓబిసి మోర్చా అధ్యక్షులు నెల్లి శ్రీనివాస్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పైడాకుల శ్రీనివాస్, బిజెపి నాయకులు వెనగంటి రాజు, సుదర్శనచారి, వంగ సాగర్, మునిపల అశోక్, సద్గుణ చారీ, జంపాల శ్రీనివాస్, గొడిశాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి యుప్ టివి అధినేత విరాళం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామంలో శ్రీ సీతారామంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన సర్పంచ్ సంధ్య బాపురావు, ఉప సర్పంచ్ బొబ్బల దామోదర్ రెడ్డి, ఆలయ నిర్మాణ కమిటి చైర్మన్ బొబ్బల సమ్మిరెడ్డి తో పాటు గ్రామ పెద్దలు కలిసి మా గ్రామంలో నిర్మిస్తున్న ఆలయానికి మీ వంతు సహకారం కావాలని యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డిని కోరగా స్పందించిన తన అనుచరులతో గురువారం ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్థులకు లక్షా రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఐలయ్య, ప్రతినిధులు నారాయణ, ప్రభాకర్, శ్రీనివాస్, చిట్టి శ్రీధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణానికి చెందిన ఖమ్మం నర్సయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్.వెంట రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు వల్లేపు మొగిలి,డీజిల్ ఆటో యూనియన్ అధ్యక్షులు తొలిప్రేమ శ్రీనివాస్,పట్టణ ఎస్టీ సెల్ శ్రీరామ్ బిక్షపతి,నాయకులు రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన డిఎస్పీ వెంకటస్వామి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల డిఎస్పీగా నూతనంగా నియామకమయిన వెంకటస్వామి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి ధరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న యాభై ఒక్క అధ్యాపకుల పోస్టులను అతిథి అధ్యాపకులుగా నియమించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనరల్ కోర్సులలో 39 ఖాళీలు, ఉర్దూ మీడియంలో 11 ఖాళీలు, ఒకేషనల్‌లో ఒక ఖాళీ ఉన్నట్లు తెలిపారు. సబ్జెక్టు వారీగా ఖాళీల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ఇంగ్లీష్‌లో ఐదు, తెలుగులో రెండు, హిందీలో ఒకటి, గణితంలో రెండు, భౌతిక శాస్త్రంలో ఐదు, రసాయన శాస్త్రంలో ఐదు, వృక్షశాస్త్రంలో ఆరు, జంతుశాస్త్రంలో ఏడు, అర్థశాస్త్రంలో రెండు, వాణిజ్య శాస్త్రంలో ఒకటి, చరిత్రలో మూడు, జనరల్ విభాగంలో ఉర్దూ మీడియంలో ఉర్దూలో రెండు, బాటని ఉర్దూలో రెండు, పొలిటికల్ సైన్స్ ఉర్దూ మీడియంలో మూడు, అర్థశాస్త్రం ఉర్దూ మీడియంలో ఒకటి, చరిత్రలో ఒకటి ఖాళీగా ఉన్నాయి. ఒకేషనల్ విభాగంలో పిఎస్‌టిటిలో ఒక ఖాళీగా ఉన్నట్లు గెస్ట్ ఫ్యాకల్టీ అతిథి అధ్యాపకుల నియామక కమిటీ చైర్‌పర్సన్ అయిన జిల్లా కలెక్టర్ తెలియజేశారు. అర్హత గల అభ్యర్థులు 24 తేదిలోగా సంబంధిత సర్టిఫికేట్లు ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హతలకు సంబంధించినటువంటి మార్కుల మెమో, కుల ధృవీకరణ పత్రం, లోకల్ నేటివిటీ సర్టిఫికేట్ ప్రతులను అప్లికేషన్‌కు జత చేయాలి, పూర్తి అప్లికేషన్ ఫామ్‌ను జిల్లా కలెక్టర్ ఆఫీసులో గల జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కార్యాలయంలో రూమ్ నెంబర్ 125లో సమర్పించాలి.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యం

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త.



రానున్న రోజుల్లో బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావడం తథ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని భాగ్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిజెపి చేరికల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ముత్తారం మండల ప్రధాన కార్యదర్శి పెయ్యాల కుమార్‌తోపాటు దాదాపు 200 మంది బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక నియంతగా తెలంగాణ ఉద్యమాన్ని ఈ ప్రాంతంలో ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అణిచివేశారని, ఏనాడూ తెలంగాణ ఉద్యమం చేయని పుట్ట మధూకర్ బిఆర్ఎస్‌లో పదవులు అనుభవిస్తున్నాడని అన్నారు. ముత్తారం మండల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, దీన్ని బట్టే వారి పాలనను అర్థం చేసుకోవచ్చని అన్నారు. ముత్తారం మండలం ఓడేడు వంతెన సంవత్సరాలు గడుస్తున్న పూర్తి కావడం లేదని, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో, మంథని నియోజక వర్గంలో రోజు రోజు బిజెపి బలపడుతుందని అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నాంపల్లి రమేష్, మండల ఇన్‌ఛార్జిలు పోతరవేణి క్రాంతి కుమార్, బిరుదు గట్టయ్య, శ్రీమల్ల తిరుమల్, సీనియర్ నాయకులు కొండపాక సత్యప్రకాష్, బోగోజు శ్రీనివాస్, మూగ శ్రీనివాస్, అమ్ము శ్రీనివాస్, మడిపోజు వెంకట రాజం, ఈదునూరి మల్లయ్య, ఎడ్ల సదాశివ్, దేవునూరి కొమురయ్య, యువ నాయకులు కెక్కర్ల మహేష్, తోట రాజు, ఉప్పు వరుణ్, దాసరి ప్రశాంత్ తదితరులున్నారు.

## జలకళతో నిండుకుండలాజలాశయాలు

ఖానాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండలం సదర్మాట్ జలాశయం, కడెంలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టులు జలకళతో కొత్త అందాలను సంతరించుకున్నాయి. ఇటవల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జలపాతాలకు వరదనీరు భారీగా చేరుకోవడంతో సదర్మాట్, కడెం ప్రాజెక్టు అందాలను తిలకించడానికి పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో తరలివచ్చి జలపాత ప్రాంగణంలో ఉత్సాహంగా గడిపి, పర్యాటకులు జలపాతం అందాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించుకున్నారు.

## జగిత్యాల ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.నరసింహ మూర్తిని టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో నరసింహామూర్తి మాట్లాడుతూ ఉద్యోగులందరి సహకారంతో జగిత్యాల డివిజన్‌ను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు సాహెద్‌బాబు, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో హెల్మెట్‌పై అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అయ్యప్ప సిగ్నల్ పాయింట్, కునారం సిగ్నల్ పాయింట్ వద్ద ద్విచక్ర వాహనదారులు ఎవరైతే హెల్మెట్ హెల్మెట్ ధరించకుండా వచ్చారో వారికి ఒక పువ్వు అందజేసి, హెల్మెట్ ధరించడం ద్వారా జరిగే లాభాను వివరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి రెడ్డి, ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకునేందుకు ఎక్కువ అవకాశాలుంటాయని అన్నారు. ప్రమాదాల్లో మరణాల సంఖ్యను తగ్గించేందుకు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించి, ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణిగణేష్, ఎవో సురేష్, మేనేజ్మెంట్ రిప్రజెంటేటీవ్ రాజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రాజేందర్, చొప్పరి వంశీ తదితరులున్నారు.

## కిషన్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లోని బాట సింగారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించడానికి వెళ్తున్న క్రమంలో అప్రజాస్వామికంగా అరెస్ట్ చేయడాన్ని బిజెపి పార్టీ ముస్తాబాద్ మండల శాఖ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కసూ_రి కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. బిజెపి పార్టీ నాయకులు అరెస్టులకు, కేసులకు భయపడే వారు కారని, అన్ని గమనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు రానున్న రోజుల్లో అధికార పార్టీకితప్పకుండా బుద్ది చెబుతారని హెచ్చరించారు.

## ప్రతీ గ్రామంలో మూడురోజుల్లో ఇంకుడు గుంతలను పూర్తిచేయాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :



జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి సారంగాపూర్ మండల కార్యాలయంలో సమీక్షా సమావేశంకు హాజరై ఉపాధిహామీ పనులపై సమీక్ష చేసి, సామూహిక ఇంకుడు గుంతలు ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో రూఫ్‌టాప్ హార్వెస్టింగ్ ఇంకుడు గుంతలు నిర్మాణం మూడు రోజులలో అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని తెలిపారు. ప్రతీ గ్రామపంచాయతీలో సామూహిక ఇంకుడు గుంతలు కనీసం 10 పూర్తి చేయాలని ఆదేశించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్‌లో మామిడి, నిమ్మ, సీతాఫలం, జామ వంటిపండ్ల తోటలు పెట్టుకునే రైతులను గుర్తించి ప్రోత్సహించాలని, మొక్కలు నాటడం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి ఒన ప్రసాద్, ఎంపిడివో, ఎంపివో, ఏపివో, ఏపిఎం, ఇసి, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఎలు హాజరయ్యారు.

# ధర్మపురి వార్త

## పోచమ్మ బోనాలు కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో 8వ వార్డులో గురువారం పోచమ్మ బోనాలు కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్‌లు పాల్గొన్నారు. వార్డులోని మహిళలు చిన్నపెద్ద తేడా లేకుండా డప్పు చప్పులతో ఊరేగింపుగా బోనమెత్తుకొని భక్తి శ్రద్ధలతో పోచమ్మ దేవాలయం చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వారణాసి మల్లవ్వ తిరుమలయ్య, వార్డు ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విధి విధానాలు నచ్చకనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

### - రాజీనామాను ప్రకటించిన బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పెయ్యల కుమార్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల బిఆర్ఎస్‌లో విధి విధానాలు నచ్చకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెయ్యల కుమార్ అన్నారు. ముత్తారం మండల ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పదవీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ ఆవిర్భావం తరువాత కార్యకర్త స్థాయి నుంచి నిరంతరం తాను పార్టీ కోసం పని చేశానని, అయినప్పటికీ సరైన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని అందలం ఎక్కించడం తమను ఆవేదనకు గురి చేసిందని తెలిపారు. మధ్యలో వచ్చి పదవులు చేపట్టిన వారు మొదటి నుంచి ఉన్నవారిని అణగదొక్కుతున్నారని, అది నచ్చకనే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వ రాజీనామాను జిల్లా అధ్యక్షునికి పంపుతున్నట్లు ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలో ఎంపిపి జనగామ శరత్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ రావు మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్నాక మొట్టమొదటి ఫలితం కరంటేనని, ఇవాళ రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు మండలంలోని రైతు వేదికల వద్ద రైతులతో సమావేశమై తెలంగాణ రాకముందు కరెంట్ పరిస్థితి ఏంటి, తెలంగాణ రాష్ట్రం వచ్చినాక రాష్ట్రంలో కరెంట్ పరిస్థితి ఎలా ఉందో రైతులకు అర్థమయ్యేలా వివరించాలని, చేసిన అభివృద్ధి పనులతోపాటు రైతులకు అలందించిన ఉచిత కరెంట్, పెట్టుబడి సాయం, వర్షాలు ఉన్న లేకపోయిన పంట సమయానికి కాలువల ద్వారా నీళ్ల ఇచ్చి పండించిన వరి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయడం, రైతు బీమా సౌకర్యాలను కల్పించడం లాంటి విషయాలను రైతులకు వివరించి చెప్పాలని వారంతా మన పక్షాన ఉన్న ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలకు ఆగంకాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్ప బలంతోనే ఇవన్ని సాధ్యమయ్యాయని వారికి ప్రతి విషయం వివరించి చెప్పాలని తెలిపారు. అందుకు అనుగుణంగా ఏడు రైతు వేదికల్లో జరుపబోయే సమావేశాలకు అందరూ సన్నద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, మాజీ జడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్, సెస్ డైరెక్టర్ చందుపట్ల అంజిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కిషన్ రావు, మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎత్తిపోతలతో అంజన్న ఆలయంకు నిరంతర జలాలు

- రూ. 13,93 కోట్లతో కొండగట్టుకు నిరంతర నీటి సరఫరా
- పనులు ప్రారంభించిన మంత్రి ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్





**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంకు శాశ్వత నీటి సమస్య తొలగించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 13,93 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చేపట్టిన పనులను గురువారం రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ లు ప్రారంభించారు. ప్రతినిత్యం వేలాది మంది భక్తులు కొండగట్టు ఆలంయకు వచ్చి శ్రీ స్వామివారి దర్శనం చేసుకుంటారని కొండపైన నీటి సమస్య శాశ్వతంగా తొలగించేందుకు గాను సిఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని మొదటి దశలో ముత్యంపేట పరిధిలో గల వరద కాలువ నుండి సంతుల్లా లొద్ది వరకు నీటిని పంపిణీ చేసి అక్కడి నుండి కొండపైకి నిరంతరం నీటి సరఫరా జరిపేందుకు చేపట్టిన ఈ పనుల వలన ముమ్ముందు రోజుల్లో కొండగట్టు ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి ఈశ్వర్ తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన కొండగట్టు ఆలయం అభివృద్ధికి సిఎం కేసీఆర్ స్వయానా వచ్చి ఆలయ అభివృద్ధికి 100 కోట్లు ప్రకటించిన అనంతరం 500 కోట్లు ఖర్చైన అభివృద్ధి చేసేందుకు హామీ ఇవ్వడంతో కొండగట్టు ఆలయం దేశంలోనే అతిపెద్ద క్షేత్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కొండగట్టు ఆలయ అభివృద్ధి గురించి చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ గెలిచిన అప్పటి నుండి ఎన్నోసార్లు సిఎం దృష్టికి తీసుకెళ్ళారని ఇదే క్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ సహకారంతో కొండగట్టుకు నిధుల మంజూరుతో పాటు అభివృద్ధికి బాటలు వేశామనాన్నరు. వినోద్ కుమార్ మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ అనుకున్నది సాధిస్తారని, 24 గంటలు కరెంటు ఇచ్చామని, కోటి ఎకరాలకు సాగునీరు ప్రాజెక్టు ద్వారా అందిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే రవి శంకర్ మాట్లాడుతూ... కొండగట్టుకు తాగునీరే కాకుండా ఇతర సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం అయినట్లు యాదాద్రికి మించి కొండగట్టు అంజన్న ఆలయం అభివృద్ధికి సిఎం కేసీఆర్ సహకారంతో పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జడ్పి చైర్మన్ వసంత, మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, సాగర రావు, మధుసూదన్ రావు, కో ఆప్షన్ సభ్యులు అజార్, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.మధు మోహన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిగా సిహెచ్.మధు మోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా గతంలో జనగాం రెవెన్యూ డివిజన్ అధికారిగా విధులు నిర్వహించిన సిహెచ్.మధుమోహన్ పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిగా బదిలీ అయిన సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిగా సిహెచ్.మధు మోహన్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి

- అసాంఘిక కార్యక్రమాలపై కఠినంగా వ్యవహరించాలి
- నేరస్తులకు శిక్షలు పడటంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలి
- ఆరు మాసాల్లో డ్రంక్ డ్రైవ్ కేసులు 3405, గంజాయి కేసులు 21
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్
- జిల్లా కేంద్రంలో అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం



**సిరిసిల్ల బ్యూరో, జూలై 20, ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు పట్ల తక్షణమే స్పందించి చట్ట ప్రకారం న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా పోలీస్ అధికారులతో అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం జరిగింది. గడిచిన ఆరు మాసాల్లో పోలీస్ స్టేషన్ల వారిగా పనితీరు యూఐ కేసుల డిస్పోజల్, పెండింగ్, లాంగ్ పెండింగ్‌లో ఉన్న యూఐ కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పిఓసిఎస్ఓ కేసులు, కన్విక్షన్స్, పంక్షనల్ వర్టికల్స్‌పై విలేజ్ సిసి టివి ప్రొజెక్ట్ ద్వారా గ్రామాల వారిగా సిసి కెమెరాల ఏర్పాటు, గంజాయి, పిడిఎస్ రైస్, నకిలీ విత్తనాల అక్రమ రవాణ, షీటీంల పనితీరు, సైబర్ క్రైం కేసుల పురోగతి, ట్రాఫిక్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర కేసులపై తీసుకుంటున్న చర్యలపై పోలీస్ అదికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకం, భద్రతపై విశ్వాసం కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు పట్ల తక్షణమే స్పందించాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఇందుకోసం కోర్టులలో న్యాయమూర్తులతో చర్చించి కేసుల పురోగతి, విచారణ విషయాలలో అధికారులంత చురుకుగా పని చేయాలని తెలిపారు. కోర్టు కేసులలో శఙక్షల శాతం మరింత పెరిగే విదంగా చర్యలు తీసుకోవాలని, ఎస్సీ,ఎస్టీ, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులలో, పిఓసిఎస్ఓ కేసులలో విచారణ వేగవంతం చేయాలని సంబందిత అధికారులను ఎస్పీ ఆదేశించారు.

**అసాంఘిక కార్యక్రమాలపై కఠినంగా వ్యవహరించాలి..:** చట్టవ్యతిరేఖ కార్యక్రమాలు గంజాయి, గుడుంబా, పేకాట, పిడిఎస్ రైస్, నకిలీ విత్తనాలు, అక్రమ ఇసుక రవాణ లాంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని పటిష్ట నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. గడిచిన ఆరు మాసాల్లో జిల్లాలో అక్రమ గంజాయి సంఘటనల్లో 21 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై 23 కేసులు, నకిలీ విత్తనాలు అక్రమ రవాణ చేసే వారిపై ఒక కేసు, అక్రమ ఇసుక రవాణ చేసే వారిపై 267 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వివరించారు. నేరస్తులకు కోర్టులో శిక్షలు పడటంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలో 20 కేసుల్లో జైలు శిక్షలు పడ్డాయని, ఇందులో రెండు కేసుల్లో జీవిత ఖైదు శిక్ష పడగా ఆరు కేసుల్లో ఒక సంవత్సరం జైలు శిక్షలు పడ్డాయని, 149 కేసుల్లో కోర్టులు జరిమానాలు విదించాయని తెలిపారు. అలాగే ఒకరిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలని వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్లపై బారీ కేడ్స్‌ను పెట్టలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్‌డ్రైవ్ నిర్వహించి, వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు. గడిచిన ఆరు మాసాలలో డ్రంక్‌డ్రైవ్ కేసులు 3405, ఇ పెట్టి కేసులు 1849 నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు కీలకమని, కెమెరాల ఏర్పాటుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అమలు పరుస్తున్న పంక్షనల్ వర్టికల్స్ సమర్ధవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవలు అందించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 33 మంది పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీలు విశ్వప్రసాద్, నాగేంద్రచారి, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఐటీ కోర్‌సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహన నిమిత్తం
# 10శాతం ఈవిఎం యంత్రాల వినియోగం

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక
- జిల్లాలోని గోడౌన్ నుంచి 10శాతం ఈవిఎం యంత్రాల ట్రెజరీ స్ట్రాంగ్ రూం తరలింపు కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలకు అవగాహన కల్పించేందుకు 10శాతం ఈవిఎం యంత్రాలను వినియోగించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక అన్నారు. గురువారం పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో గత ఈవిఎం గోడౌన్ నుంచి రాజకీయ పార్టీల సమక్షంలో అవగాహన కోసం 10శాతం ఈవిఎం యంత్రాలు, వివి ప్యాట్ల తరలింపు కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవిఎం యంత్రాలు, వివి ప్యాట్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను అసెంబ్లీ నియోజక వర్గంలో నిర్వహించాల్సి ఉంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసుకున్న ఈవిఎం యంత్రాలు 10శాతం యంత్రాలను వివి ప్యాట్లను అవగాహన కార్యక్రమాల వినియోగం కోసం జిల్లా ట్రెజరీ కార్యాలయ స్ట్రాంగ్ రూంకు తరలిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో తహసిల్ ఆఫీస్ సమీపంలో గల ఎన్నికల గోడౌన్ నుంచి ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసుకున్న 10శాతం యంత్రాలు అనగా 83 బ్యాలెట్ యూనిట్లుట, 83 కంట్రోల్ యూనిట్‌లు, 83 వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధులసమోంలో తరలిస్తున్నామని తెలిపారు. జిల్లా ట్రెజరీ కార్యాలయ స్ట్రాంగ్ రూంలో వీటిని భద్ర పరుస్తామని, మూడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో, మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఏర్పాటు చేసే మొబైల్ వాహనాలలో జిల్లా సమీకీత కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన నిమిత్తం అందుబాటులో ఉంచి ప్రదర్శించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, ఎన్నికల డిటి ప్రవీణ్, బిఆర్ఎస్ ప్రతినిధి రాజ్‌కుమార్, బిజెపి ప్రతినిధులు సంపత్ రావు, శ్రీకాంత్, కాంగ్రెస్ ప్రతినిధి ప్రశాంత్, బిఎస్‌పిప్రతినిధి శారద, తెదేపా ప్రతినిధి తిరుపతి, సిపిఐఎం ప్రతినిధి జ్యోతి తదితరులున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి

- ప్రాధాన్యత ప్రకారం పనుల నివేదిక అందజేయాలి - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**మంథని - ప్రభాతవార్త:** వర్షాకాలం ప్రారంభం కావటంతో ప్రజలు వ్యాదుల బారిన పడే అవకాశాలు ఉంటాయని అదే విధంగా ఆసుపత్రులకు వచ్చే పేషెంట్ల విషయంలో ఏలాంటి నిర్లక్ష్యం వహించకుండా వైద్యులు అందుబాటులో ఉండి వారికి వైద్యసేవలు అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం మంథని పట్టణ శివారులోని మాతాశిశు ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ వార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఆసుపత్రి సూపరిండెంట్, వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో ప్రాధాన్యత ప్రకారం చేపట్టాలి ్సన పనులు వాటి వివరాలు నివేదికను అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేలా అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. అదేవిధంగా మాతాశిశు ఆసుపత్రికి సమీపంలోని డంప్‌యార్డును ఇతర ప్రాంతానికి తరలించే విధంగా అవసమైన చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాదులు ప్రబలే అవకావం ఉన్న నేపథ్యంలో వైద్యసిబ్బంది పూరి_గా అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరిండెంట్ కంది శ్రీనివాస్‌రెడ్డితో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.